


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 27 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 281 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పీహెచ్‌సీలను బలోపేతం చేయాలి

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహా



## ఒలింపిక్స్ బిడ్ కోసం కసరత్తు.. అహ్మదాబాద్‌లో ఐదు భారీ స్టేడియాల నిర్మాణం..?



**అహ్మదాబాద్,** 2036లో జరుగబోయే ఒలింపిక్స్‌కు బిడ్ వేయాలని పట్టుదలతో ఉన్న భారత్.. ఆ దిశగా మరో కీలక అడుగు ముందుకేసింది. ప్రధాని మోడీ, హెూంమంత్రి అమిత్ షాల స్వరాష్ట్రం గుజరాత్ లో ఒలింపిక్స్‌ను నిర్వహించాలని భావిస్తున్న కేంద్ర ప్రభుత్వం.. అహ్మదాబాద్‌లో.... **2లో..**

## కొత్త రేషన్‌కార్డులపై మంత్రి శ్రీధర్‌బాబు కీలక ప్రకటన..!



**హైదరాబాద్,** కొత్త రేషన్‌కార్డుల జారీకి సంబంధించి విధివిధానాలు ఇంకా ఖరారు కాలేదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ 150 డివిజన్లలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ప్రజా పాలనలో స్వీకరించే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. గతంలో రేషన్‌కార్డులను కొత్తవి చేర్చడం, పాతవి తీసేయడం జరుగలేదన్నారు. లబ్ధిదారుల ఎంపికకు నిబంధనలు రూపొందించాల్సి ఉందన్నారు. ఆశావహుల డేటా సేకరణ కోసమే దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, ఇప్పటికే పింఛన్ పొందుతున్న లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఇందిరమ్మ ఇల్లు కావాలనుకునే సైతం దరఖాస్తు చేసుకోవచ్చని.. అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రజావాణిలో ఇప్పటి వరకు 25వేల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు.

## ప్రధాని మోదీతో సీఎం రేవంత్‌రెడ్డి, భట్టి భేటీ



**హైదరాబాద్, డిసెంబర్ 26** విభజన చట్టం ప్రకారం తెలంగాణకు దక్కాల్సిన హక్కులను, హామీలను త్వరితగతిన అమలు చేయాలని ప్రధాని నరేంద్రమోదీని కోరినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందించారు. ఇద్దరు నేతలు సుమారు అరగంట పాటు ప్రధానితో భేటీ అయ్యారు. అనంతరం భట్టి విక్రమార్క ప్రధానితో భేటీ వివరాలను తెలంగాణ భవన్‌లో మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వపరంగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటం కోసం, ప్రజాస్వామ్య స్ఫూర్తితో తొలిసారిగా దేశ ప్రధాని మోదీని మర్యాదపూర్వకంగా సీఎం హెూదాలో రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం హెూదాలో తాను కలిసినట్లు తెలిపారు. వివరాలు 2లో...

## సీఎం రేవంత్ రెడ్డితో ఫాక్స్‌కాన్‌కు చెందిన ప్రతినిధుల బృందం



**హైదరాబాద్, డిసెంబర్ 26** డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డితో ఫాక్స్‌కాన్‌కు చెందిన ప్రతినిధుల బృందం మంగళవారం కలిశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్ శాంతి కుమారి ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామన్నారు. పరిశ్రమల అభివృద్ధి, ఏర్పాటుకు కావాల్సిన అనుమతులు సులభంగా అందించడం తోపాటు, మౌలిక సదుపాయాలను కల్పిస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా దేశంలోనే అగ్రగామిగా ఉంచేందుకు కావాల్సిన అన్ని చర్యలను తీసుకుంటామని తెలిపారు. 2023, డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వంతో ఫాక్సాకాన్ గ్రూప్ ఒప్పందం కుదిరింది. ఈ సంస్థ ప్రధానంగా ఆపిల్ ఐఫోన్లను తయారు చేస్తుంది. ఫాక్స్‌కాన్ ప్రధాన కస్టమర్లలో గూగుల్, జియోమి, అమెజాన్, అలీబాబా గ్రూప్, సీస్కో, డెల్, ఫేస్‌బుక్, సోని, మైక్రోసాఫ్ట్, నోకియా వంటి సంస్థలు ఉన్నాయి. చైనా, వియత్నాం, థాయ్‌లాండ్, మలేషియా, అమెరికా, యూరప్, భారత్ సహా 24 దేశాలలో ఫాక్సాకాన్ సంస్థ కార్యకలాపాలు సాగిస్తున్నది... వివరాలు 2లో...

## పెండింగ్ చలాన్లపై డిస్కౌంట్.. ప్రభుత్వం కీలక నిర్ణయం



**హైదరాబాద్, డిసెంబర్ 26** రాష్ట్రంలోని వాహనదారులకు పోలీసు శాఖ పెండింగ్ చలాన్లు తక్షణమే చెల్లించేందుకు బంపర్ ఆఫర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు వాహనాల పెండింగ్ చలాన్లు రాయితీపై చెల్లింపునకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. పెండింగ్ చలాన్లపై డిస్కౌంట్ ఇస్తూ రవాణా శాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. నేటి నుంచి జనవరి 10వ తేదీ వరకు పెండింగ్ చలాన్లను చెల్లించేందుకు అవకాశం కల్పించారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలకు 80 శాతం, ఫోర్ వీలర్లు, లారీలు వంటి ఇతర భారీ వాహనాలకు 60 శాతం, ఆర్టీసీ బస్సులకు 90 శాతం రాయితీ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.2 కోట్ల పైగా చలాన్లు పెండింగ్‌లో ఉండటంతో... **-2లో..**

## పెండింగ్ చలాన్లపై డిస్కౌంట్.. ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటీ పేజీ తరువాయి)

పోలీసు శాఖ ఈ నిర్ణయం తీసుకొన్నది.గత ఏడాది ఇలాగే రాయితీ ప్రకటించడంతో 45 రోజుల వ్యవధిలోనే ఏకంగా రూ.300 కోట్ల వరకు చలాన్ల రుసుము వసూలైంది. ఇదే తరహాలో మరోమారు రాయితీలు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. హైదరాబాద్ నగరంలోని మూడు కమిషనరేట్లతో పాటు రాష్ట్రంలోని ఇతర కమిషనరేట్లు, జిల్లా ప్రధాన కార్యాలయాలు మొదలు చిన్న పట్టణాల్లోనూ చలానాలు విధిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం, ఎకడికక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో ఉల్లంఘనలకు పాల్పడేవారిని గుర్తించి చలానాలు విధిస్తున్నారు. గత నెలాఖరు నాటికి పెండింగ్ చలాన్‌ల సంఖ్య మళ్లీ రూ.2 కోట్లకు చేరుకోవడంతో మరోమారు రాయితీ ప్రకటించారు. నిర్ణీత వ్యవధిలో చలానాలను చెల్లించేవారికే ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపారు.

## ప్రధాని అభ్యర్థిగా తెర పైకి ఖర్గే పేరు : ఇండియా కూటమిలో భగ్గుమన్న విభేదాలు



న్యూఢిల్లీ, : 2024 లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే పేరు తెరపైకి రావడం కూటమిలో విభేదాలకు కేంద్ర బిందువైంది. 2024 లోక్‌సభ ఎన్నికలకు విపక్ష కూటమి ప్రధాని అభ్యర్థిని ప్రకటించని క్రమంలో ఎమర్జెన్సీ అనంతరం 1977 లోక్‌సభ ఎన్నికల్లో కూడా ప్రధాని అభ్యర్థి పేరును ప్రకటించలేదని ఎన్సీపీ నేత శరద్ పవార్ (%ఖ్షుతీ౧ ఝఖ్షుతీ%) చేసిన వ్యాఖ్యలు కూటమిలో లుకలుకలను బహిర్గతం చేశాయి.ఇక ఇండియా కూటమిలో కొన్ని పార్టీలు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేను కూటమి ప్రధాని అభ్యర్థిగా ప్రతిపాదించాయి. ఇక 1977 లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలు విజయం సాధించిన అనంతరం మొరార్జీ దేశాయ్ ప్రధాని పదవి చేపట్టారని, ప్రధాని పేరును ప్రకటించనంత మాత్రాన కోల్పోయేదేమీ ఉండదని వ్యాఖ్యానించారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, సమయం వచ్చినప్పుడు మార్పు దిశగా ప్రజలు నిర్ణయం తీసుకుంటారని పవార్ స్పష్టం చేశారు. మరోవైపు విపక్ష కూటమి ప్రధాని అభ్యర్థిగా ఖర్గే పేరును దీదీ ప్రతిపాదించగా కాంగ్రెస్ సైతం సంతోషంగా లేదని బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా వ్యాఖ్యానించారు. విపక్ష ఇండియా కూటమిలో చీలిక మరోసారి బట్టబయలైందని ట్విట్టర్ వేదికగా పూనావాలా పేర్కొన్నారు.

## ఒలింపిక్స్ బిడ్ కోసం కసరత్తు.. అహ్మదాబాద్‌లో ఐదు భారీ స్టేడియాల నిర్మాణం..?

(మొదటీ పేజీ తరువాయి)

ఐదు భారీ స్టేడియాల నిర్మాణాలు చేపట్టనున్నట్టు తెలుస్తోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం గుజరాత్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లుతున్నట్టు సమాచారం. ఈ ఏడాది అక్టోబర్‌లో ప్రధాని మోడీ 2036 ఒలింపిక్ గేమ్స్‌తో పాటు 2030 యూత్ ఒలింపిక్స్‌కు కూడా బిడ్ వేస్తామని అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఒలింపిక్స్ నిర్వహణ అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. సుమారు 50 నుంచి 65 దేశాలు పాల్గొనే కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణకే గతేడాది బర్మింగ్‌హామ్ (ఇంగ్లండ్) వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసింది. 2026లో ఈ గేమ్స్‌ను నిర్వహించేందుకు ఆస్ట్రేలియాలోని విక్టోరియానగరం ముందుకొచ్చినా తర్వాత ఖర్చు తడిసి మోపెడవుతుందని భావించి వెనక్కి తగ్గిన విషయం తెలిసిందే. అలాంటిది ప్రపంచపటంలోని దేశాలన్నీ పాల్గొనే ఒలింపిక్స్ నిర్వహణకు ఖర్చు కామన్వెల్త్ కంటే ట్రిపుల్ అయ్యే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో అహ్మదాబాద్‌లో మౌళిక సదుపాయాలతో పాటు ఒలింపిక్స్ ఆడేందుకు అనువైన స్టేడియాలు నిర్మించాలి. తాజాగా అహ్మదాబాద్ అదే ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది.అహ్మదాబాద్‌లో ఇప్పటికే లక్షా 30 వేల మంది సీటింగ్ కెపాజిటీ కలిగిన క్రికెట్ (నరేంద్ర మోడీ స్టేడియం) స్టేడియం ఉంది. కానీ ఒలింపిక్స్‌లో వందలాది క్రీడాంశాలను నిర్వహించేందుకు గాను నగరంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐదు భారీ స్టేడియాలను నిర్మించేందుకు ఇరు ప్రభుత్వాలు (కేంద్ర, రాష్ట్ర) ఇప్పటికే అంగీకారం తెలిపినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. 50వేల మంది సీటింగ్ కెపాజిటీతో ఫుట్‌బాల్ స్టేడియం, 18 వేలు, 10 వేల సీటింగ్ కెపాజిటీతో రెండు ఇండోర్ స్టేడియాలు, ఒక ఆక్వాటిక్ సెంటర్ (స్విమ్మింగ్ క్రీడల కోసం), పదివేల మంది ప్రేక్షకుల సామర్థ్యంతో టెన్నిస్ స్టేడియాన్ని నిర్మించనున్నట్టు తెలుస్తోంది. ఇదివరకే అహ్మదాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అడా) కూడా ఈ మేరకు టెండర్స్ ప్రక్రియను ప్రారంభించినట్టు సమాచారం. స్టేడియాలతో పాటు సబర్మతి రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి, సుందరీకరణ పనులు కూడా మొదలుపెట్టనున్నట్టు తెలుస్తోంది.

## ప్రధాని మోదీతో సీఎం రేవంత్‌రెడ్డి, భట్టి భేటీ

(మొదటీ పేజీ తరువాయి)

ఈ సందర్భంగా విభజన చట్టం హామీలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. బయ్యారం ఉకు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐటిఐఆర్ ప్రాజెక్టులను వెంటనే ఏర్పాటు చేయడం కోసం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఇక పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం 2015 నుంచి 2021 వరకు ప్రతి ఏటా రూ.450 కోట్లు చొప్పున రూ.2250 కోట్లను కేంద్రం విడుదల చేసిందని, 2019-20, 21-22, 22-23, 23-24 సంవత్సరాలకు సంబంధించి పెండింగ్ గ్రాంట్లు రూ.1,800 కోట్లు విడుదల చేయాలని ప్రధానమంత్రిని కోరినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉంచిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2233.54 కోట్లు (2022-23కు సంబంధించి రూ.129.69 కోట్లు, 2023-24కు సంబంధించి రూ.1608.85 కోట్లు) వెంటనే విడుదల చేయాలని సీఎం, ఉప ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

**మోదీ దృష్టికి సీఎం, డిప్యూటీ సీఎం తీసుకెళ్లిన అంశాలు**

రాష్ట్రంలో 14 రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రతిపాదనలు పంపించాం. అందులో కేవలం రెండింటికే ఆమోదం తెలిపారు. మిగతా 12 రహదారుల అప్‌గ్రేడ్‌నకు ఆమోదం తెలపాలి.ములుగులోని గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు అనుమతి ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం పూర్వ ఖమ్మం జిల్లాలో ఉక్కు కర్మాగారం (బయ్యారం స్టీల్ ప్లాంట్) ఏర్పాటుకు కేంద్రం హామీ ఇచ్చినందున దానిని వెంటనే నెరవేర్చాలి. అలాగే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సి ఉండగా పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది. దానికి అదనంగా కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి. 2010లో నాటి కేంద్ర ప్రభుత్వం బెంగళూర్, హైదరాబాద్‌లకు ఐటీఐఆర్‌ను ప్రకటించింది. కానీ 2014లో కేంద్రంలో ప్రభుత్వం మారిన తర్వాత హైదరాబాద్ ఐటీఐఆర్‌ను పక్కనపెట్టారు, హైదరాబాద్ ఐటీఐఆర్‌ను వెంటనే పునరుద్ధరించాలి. పీఎం మిత్ర కింద గుర్తించిన ఏడు మెగా జౌళి పార్కుల్లో వరంగల్‌లోని కాకతీయ మెగా జౌళి పార్కును బ్రౌన్ ఫీల్డ్ పార్కుగా ప్రకటించడంతో దానికి రావల్సినన్ని నిధులు రానందున వెంటనే దానిని గ్రీన్‌ఫీల్డ్‌లోకి మార్చాలి. ప్రతి రాష్ట్రానికి ఐఐఎం మంజూరు చేయాలనే ప్రతిపాదన ఉంది, తెలంగాణలో ఐఐఎం లేనందున హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలి, అందుకు తగిన స్థలం అందుబాటులో ఉంది. కేంద్రం కోరితే ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన స్థలం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న రెండు సైనిక పాఠశాలలు రాష్ట్ర విభజనతో ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోయాయి. ప్రస్తుతం తెలంగాణలో సైనిక స్కూల్ లేనందున సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో సైనిక పాఠశాల ఏర్పాటు చేయాలి. భారతీయ సైన్యానికి సంబంధించిన ప్రధాన కార్యాలయాలు అన్ని ప్రాంతాల్లో ఉన్నా దక్షిణాదిలో లేనందున పుణెలో ఉన్న ప్రధాన కార్యాలయాన్ని సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు తరలించాలి.రాష్ట్ర పునర్విభజన చట్టం తొమ్మిదో షెడ్యూల్‌లోని ప్రభుత్వ సంస్థల విభజన, పదో షెడ్యూల్‌లోని సంస్థల అంశాలను పరిష్కరించాలి. ఢిల్లీలోని ఉమ్మడి భవన్ విభజనకు సహకరించాలి.

## సీఎం రేవంత్ రెడ్డితో ఫాక్స్‌కాన్‌కు చెందిన ప్రతినిధుల బృందం

(మొదటీ పేజీ తరువాయి)

ఫాక్స్‌కాన్ సంస్థ ఎలక్ట్రానిక్స్ తయారుచేసే వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా 1,00,000 ఉద్యోగాలను కల్పిస్తామనే హామీతో తెలంగాణ ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం పై సంతకం చేసింది. మొదటి దశలో, వచ్చే రెండేళ్లలో 25000 ఉద్యోగాలు కల్పించనున్నారు.

# ప్రజల కలలు సహకారమైన వేళ

## అంగరంగ వైభవంగా ఊరేగింపు

**సూర్యాపేట/ నేరేడుచర్ల/డిసెంబర్ 26 (అక్షరం న్యూస్):-**



వందల సంవత్సరాలుగా కలలు కంటూ ఎదురు చూస్తున్న భారతీయ ప్రజల కలలు సహకారమై శుభదినం శ్రీ రామ జన్మభూమి అయోధ్యలో(శ్రీ సీతా రామా భవ్య ఆలయ నిర్మాణంతో భారతీయ ప్రజల కలలు నెరవేరయని తెలంగాణ ప్రాంత సహకార్యవాహ యాత్రా నర్సింగ రావు అన్నారు.వేదమంత్రాల మధ్య పూజలు నిర్వహించిన అయోధ్య రామయ్య తండ్రి అక్షింతల కళాశాలుసూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో మంగళవారం అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. స్థానిక శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో శ్రీ ఆంజనేయ స్వామి సాక్షిగా అయోధ్య రామయ్య తండ్రి అక్షింతల కళాశాలను ఆలయ పూజారులు పూజలు నిర్వహిం చారు. పూలతో అలంకరించిన రథంపై పురవీధులలో ఊరేగించారు. లయబద్ధమైన కోలాటాలతో మహిళల కోలాటం ఆకట్టుకుంది. సన్నాయి వాయిద్యం డీజే లతో జైశ్రీరామ్ నినాదాలతో చక్కటి భక్తి పాటలతో రామయ్య తండ్రి భక్తి పాటలతో పుర ప్రముఖులు కదం తొక్కారు. రామ భజనలతో ఆటపాట ఆడి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శేఖర్, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, కొనతం సత్యనారాయణ రెడ్డి, నాగ%శీ%ద్ల శ్రీధర్, రాచకొండ రామన్న, చల్లా శ్రీలత



రెడ్డి, కొనతం సీతారాం రెడ్డి,బాల వెంకటేశ్వర్లు, ధూళిపాల ధనుంజయ నాయుడు, సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, కొనతం నాగిరెడ్డి, జంగిలి వెంకటేశ్వర్లు, మచ్చ శ్రీను, అంకతి అప్పయ్య ఇంజమూరి రాములు రాచకొండ శ్రీనివాస్, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి మాశెట్టి మోహన్, తదితరులు పాల్గొన్నారు శ్రీ రామ జన్మభూమి అయోధ్యలో(శ్రీ సీతా రామా భవ్య ఆలయ నిర్మాణంతో భారతీయ ప్రజల కలలు నెరవేరయని తెలంగాణ ప్రాంత సహకార్యవాహ యాత్రా నర్సింగ రావు అన్నారు.వేదమంత్రాల మధ్య పూజలు నిర్వహించిన అయోధ్య రామయ్య తండ్రి అక్షింతల కళాశాలుసూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో మంగళవారం అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. స్థానిక శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో శ్రీ ఆంజనేయ స్వామి సాక్షిగా అయోధ్య రామయ్య తండ్రి అక్షింతల కళాశాలను ఆలయ పూజారులు పూజలు నిర్వహిం చారు. పూలతో అలంకరించిన రథంపై పురవీధులలో ఊరేగించారు. లయబద్ధమైన కోలాటాలతో మహిళల కోలాటం ఆకట్టుకుంది. సన్నాయి వాయిద్యం డీజే లతో జైశ్రీరామ్ నినాదాలతో చక్కటి భక్తి పాటలతో రామయ్య తండ్రి భక్తి పాటలతో పుర ప్రముఖులు కదం తొక్కారు. రామ భజనలతో ఆటపాట ఆడి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శేఖర్, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, కొనతం సత్యనారాయణ రెడ్డి, నాగ%శీ%ద్ల శ్రీధర్, రాచకొండ రామన్న, చల్లా శ్రీలత రెడ్డి, కొనతం సీతారాం రెడ్డి,బాల వెంకటేశ్వర్లు, ధూళిపాల ధనుంజయ నాయుడు, సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, కొనతం నాగిరెడ్డి, జంగిలి వెంకటేశ్వర్లు, మచ్చ శ్రీను, అంకతి అప్పయ్య ఇంజమూరి రాములు రాచకొండ శ్రీనివాస్, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి మాశెట్టి మోహన్, తదితరులు పాల్గొన్నారు

# అధికార పార్టీ వైపు ప్రజాప్రతినిధుల చూపు.

**స్థానిక ఎన్నికలకు ముందే పెద్ద సంఖ్య లో చేరిక.**

**క్లీన్ స్వీప్ చేయాలనేది కాంగ్రెస్ ప్లాన్.**

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),డిసెంబరు 26, అక్షరం న్యూస్.**

ఎవరి ఖర్మ కు వారే భాధ్యులు,ఎవరు ఎలా చేస్తే అలానే అనుభవించాల్సి ఉంటుదనే బావన ,ఈ మధ్య జరుగుతున్నరాజకీయ పరిణామాల తో నిరూపణవుతుంది. గతంలో అధికారాన్ని పదిలం చేసుకోవడానికి ఆనాటి తే.రా.సా. పార్టీ ప్రోత్సహించిన పార్టీ మార్పులే ఇప్పుడు ఆ పార్టీకు ఎదురు కాబోతున్నాయి. అస్సెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత నుంచి బి.ఆర్.ఎస్. ప్రజా ప్రతినిధులు పక్క చూపులు చూడటం మొదలు పెట్టారు.ప్రతిపక్షంలో ఉంటే మనుగడ అసాధ్యమని, అందుకే అధికార పార్టీ లో చేరాలని ప్రజా ప్రతినిధులకు వారి అనుచరుల నుంచి ఒత్తిడి పెరుగుతున్నట్లు సమాచారం, పంచాయతీ,జడ్పీటీసీ, ఎం.పీ.టీ.సీ,లోకసభ. ఎన్నికల షెడ్యూల్ కు ముందు గానే కాంగ్రెస్ లో చేరాలని తద్వారా తమ వర్గం వారికి ఏదో ఒక పదవి వరించేలా వ్యూహ రచనలు చేసుకుంటున్నారు.అందులో భాగంగానే నియోజక వర్గ స్థాయి లో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు,చిన్న చితకా నాయకులతో పాటు ఎన్నికల ముందు పార్టీ వీడిన కాంగ్రెస్ నాయకులు సైతం తిరిగి స్వంత గూటికి రావడం కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. కాంగ్రెస్ కూడ పార్లమెంట్ ఎన్నికల్లోపే బీ.ఆర్.ఎస్.ను దెబ్బకొట్టేందుకు గ్రామ స్థాయి నుంచి పార్టీ క్యాడర్ ను పటిష్టం చేయాలని,లోకసభ ఎన్నికల నాటికీ పట్టు పెంచుకోవాలనే వ్యూహం తో ముందుకు సాగుతున్నట్లుగా కనబడుతోంది.నియోజక వర్గం లో ఎన్నికల వరకు బి.జె.పి. బి.ఎస్.పి. బి.ఆర్.ఎస్ లో కీలక పాత్ర పోషించిన నాయకులను చేర్చుకునేందుకు రంగం సిద్దం అవుతున్నట్లుగా తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యేల కుటుంభాల నుంచి కూడ చేరికలుంటాయనే టాక్ నడుస్తుంది. వీరందరూ ఏదో రకంగా అధికార



పార్టీ లో సక్రియంగా ఉండాలనద వరి ముఖ్య ఉద్దశ్యం. అందు కొసం కాంగ్రెస పార్టీ తొ రాయబరాలు నడుపుతున్నారు. త్వరలో స్థానిక ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపధ్యంలో అధికార పార్టీ కూడా క్షేత్రస్థాయిలో బలపడేందుకు చేరికలను ప్రోత్సహించాలని భావిస్తోందని,తద్వారా లోక సభ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలనేది కాంగ్రెస్ ప్రణాళిక.ఏ పార్టీ ఎలాంటి వ్యూహాన్ని అమలు చేస్తుందో,ఎవరు ఏ పార్టీ లోకి జంప్ అవుతారో వేచి చూడాల్సిందే.

# రేపటి నుండి "ప్రజా పాలన" కార్యక్రమం

**"ప్రజా పాలన"పై సమీక్ష సమావేశం నిర్వహించిన డిఆర్డిఓ**

**ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి.**

**డిఆర్డిఓ పిడి శ్రీనివాస్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 26 (అక్షరం న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఆర్థిక ప్రగతి పెంచేందుకు చేపట్టిన కార్యక్రమం ప్రజా పాలన. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం భీమదేవరపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ మాట్లాడుతూ.... ప్రజా పాలన కార్యక్రమం కోరకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు ఉండాలన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డి ఆర్ డి ఓ తెలిపారు. డిసెంబర్ 31 జనవరి 1 తేదీన ప్రభుత్వ సెలవు దినం కావున ఆ రోజు కార్యక్రమం ఉండదని తెలిపారు. ప్రజల నుంచి దరఖాస్తు స్వీకరించే పథకాలు 1. మహాలక్ష్మి పథకం 2. రైతు భరోసా పథకం 3. గృహజ్యోతి పథకం, 4. ఇందిరమ్మ ఇల్లు పథకం, 5. చేయుత పథకం, ఈ పథకాలపై అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గ్రామ సభల నిర్వహణ ముందుగా చిన్న గ్రామ పంచాయతీలను తీసుకోవాలని ప్రతి కుటుంబానికి ఒక దరఖాస్తు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. భీమదేవరపల్లి మండలంలోని 22 గ్రామాలకు రెండు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బృందం రోజుకు రెండు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. గ్రామ సభల్లో ప్రజల నుండి దరఖాస్తుల సేకరణకు మహిళల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తుకు ఆధార్ కార్డు తప్పనిసరిగా సమర్పించేలా చూడాలని, దరఖాస్తు



ఇచ్చిన వారికి రశీదు ఇవ్వాలన్నారు. భీమదేవరపల్లి మండల రెండు బృందాలకు ఎంపీడీవో, ఎమ్మార్వో బాధ్యులుగా ఉంటారని స్పష్టం చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో గ్రామసభలను విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత, అడిషనల్ డిఆర్డిఏ శ్రీనివాస్, ఎంపీడీవో భాస్కర్, ఎమ్మార్వో వెంకట భాస్కర్, ఎంపీఓ నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ ఆలయాన్ని దత్తత తీసుకుంటా...!

**భక్తులకు అవసరమైన బోట్లు ఏర్పాటు చేయిస్తా.**

**అధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంగా అభివృద్ది చేస్తా.**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ వెల్లడి.**

**వరదవెల్లిలో పడవపై వెళ్లి స్వామి వారిని దర్శించుకున్న సంజయ్.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ – 26 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని వరదవెల్లిలోని దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని దత్తత తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు. వరదవెల్లి ప్రాంతాన్ని ప్రసిద్ధి చెందిన అధ్యాత్మిక, పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. భక్తులకు అవసరమైన పడవలను కూడా అందించేందుకు సిద్ధమని తెలిపారు.త్రిమూర్తుల స్వరూపమైన దత్తాత్రేయ స్వామి జయంతిని పురస్కరించుకుని బండి సంజయ్ కుమార్ ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని వరదవెల్లి గ్రామంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, స్థానిక నేతలతో కలిసి పడవలో వెళ్లి మధ్యమానేరులోనున్న దత్తాత్రేయ ఆలయానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. ముఖ్యాంశాలు పురాతన దేవాలయమైన దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకున్నా. స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయనే విశ్వాసం భక్తుల్లో ఉంది. దత్తాత్రేయ జయంతి సందర్భంగా మూడు రోజులు ఉత్సవాలు నిర్వహిస్తారు. స్వామి వారిని దర్శించుకోవడం దారి లేకపోవడం, సరైన సౌకర్యాలు లేకపోవడంవల్ల భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో దేవాలయ కమిటీ విజప్తి మేరకు దత్తాత్రేయ ఆలయాన్ని దత్తత తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నా. అట్లాగే ఈ ప్రాంతాన్ని ప్రసిద్ది చెందిన ధార్మిక క్షేత్రం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నా%ొా% అట్లాగే భక్తులు వెళ్లడానికి బోట్లు సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నా. అవకాశమిస్తే ఈ దేవాలయాన్ని దత్తత తీసుకుని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా%ొా



## ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే సామాజిక బాధ్యత జర్నలిస్టులదే.

**ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్.**

**కత్తి కన్నా కలం గొప్పది,నిజాల నిగ్గు తేల్చాలంటే విలేకరులతోనే సాధ్యం.**

**రామగుండం ఎమ్మెల్యే.**




**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి డిసెంబర్ 26 అక్షరం న్యూస్:**

రామగుండం ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందిన మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సన్మాన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని పాత్రికేయులు మంగళవారం ఏర్పాటుచేసిన అభినందన సభ ప్రెస్ క్లబ్ గోదావరిఖని లో జరిగింది. ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎమ్మెల్యేలు శారువాతో పూలమాలలతో సన్మానించి సత్కరించారు.సమావేశంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ నేడు పాత్రికేయులుగా జర్నలిస్టులుగా మీ సేవలు వెలకట్టలేనివని,కొన్ని సందర్భాల్లో ఆర్థిక పరిస్థితులు సహకరించకున్న సమాజంలో అనునిత్యం జరుగుతున్న సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజా సమస్యలపై పరోక్షంగా పోరాటం చేస్తున్న విలేకర్ల సేవలు మరువ లేనివని ఇవాళ గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల కనీసం ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు విలేకరులకు అందలేదని త్వరలోనే విలేకరులకు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలలో ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సమాజంలో జరిగే సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే సామాజిక బాధ్యత జర్నలిస్టుల దేనని కత్తి కంటే కలము గొప్పదని ఆ కలాన్ని నమ్ముకొని యదార్ధ గాధలను వార్తలుగా మాత్రమే రాయాలని పక్షపాత ధోరణితో వ్యవహరించకుండా బాధ్యతగా మెదలాలని అన్నారు.ఈ సమావేశంలో రామగుండం నియోజకవర్గ విలేకర్ల తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులు ఆయా విభాగాల నాయకులు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాహన దారులకు పోలీస్ సూచనలు...!

**సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడపకూడదు– వై.కృష్ణ కుమార్.**

**ఆటో ప్రమాదం లో ఇద్దరి ప్రాణాలు పోవుటకు కారణం అయిన వ్యక్తి రిమాండ్.**




**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ – 26 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల పరిధిలో ఇటీవల జరిగిన ఆటో ప్రమాదం లో ఇద్దరి మృతి కి కారణం అయినా నిందితుడు చింతల్ టానా గ్రామానికి కి చెందిన ఆటో డ్రైవర్ రాజు ని రిమాండ్ కి తరలించినట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై కృష్ణ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ కుమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్క వాహనదారులు కచ్చితంగా సరైన వాహనాల పత్రాలు అయిన డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ ఇతర పత్రాలు కలిగి ఉండాలి, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించాలి, ప్రతీ వాహన దారుడు ట్రాఫిక్ నియమాలు తెలిసి ఉండాలి కచ్చితంగా పాటించి వాహనాలు నడపాలి లేదంటే మీ ప్రాణాలు లేకుంటే ఎదుటి వారి ప్రాణాల కు ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రతీ వాహన దారుడు నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలి అనవసరం గా ఇతరుల ప్రాణాలు, మీ ప్రాణాలు తీసుకొని కుటుంబ సభ్యుల కు తీవ్ర విషాదం మిగిల్చవద్దు.

## ప్రజల పక్షాన పోరాటం చేసే ఏకైక పార్టీ సిపిఐ పార్టీ




**జనగామ జిల్లా /రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 26 :**

దోపిడి నుండి శ్రామిక వర్గం విముక్తి కొరకు సోషలిస్టు మహ విప్లవ ప్రభావంతో 1925 డిసెంబర్ 26 న కాన్పూర్ నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించిందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, మండల ప్రధాన కార్యదర్శి కావటి యాదగిరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంద ర్భంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొం టూ, రైతులు,బడుగు బలహీన వర్గాలు, మహిళలు, కార్మికులు పేద మధ్యతరగతి ప్రజల కొరకు మహోజ్వలిత పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీ ది అన్నారు.దున్నే వానిదే భూమి అన్న నినాదంతో తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచిన ఘనత కూడా సిపిఐ పార్టీ కే దక్కుతుందన్నారు.దేశ సమగ్రత కోసం మోహం ముక్కలైన దేశాన్ని ముక్కలు కానివ్వం అంటూ దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ఉగ్రమూకలకు అడ్డుగా నిలిచింది సిపిఐ పార్టీ అని తెలిపారు. సిపిఐ పార్టీకి చట్ట సభలలో సీట్లు ఓట్లు ఉన్న లేకపోయినా శ్రామిక వర్గం పక్షాన నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.నేడు దేశంలో పెట్టుబడి దారీ విధానం ఎంత ప్రమదకరంగా ఉందొ, దేశ ప్రజల బతుకులు ఎలా ఉన్నాయ్యే భారతదేశ ప్రజలు గమనిస్తున్నా రని అయన అన్నారు. భవిష్య త్తులో మార్క్ సీజం వైపు ప్రజలు మళ్ళే రోజులు ఎంతో దూరం లేవని ఆశభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలొ సిపిఐ పార్టీ మండల నాయకులు బిర్రు నగేష్, అంజ య్య,లక్ష్మయ్య,లచ్చమ్మ, ఎల్ల య్య,ఎల్లమ్మ,తుడి రేనుబాబు, కావటి కీర్తిక, లింగయ్య,కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడేదే సిపిఐ



హుస్నాబాద్ /సిద్దిపేట డిసెంబర్ 26(అక్షరం న్యూస్ )

భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ మండల కేంద్రంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్,సిపిఐ మండల సీనియర్ అయిలేని మల్లారెడ్డి నాయకులు కార్యకర్తలతో కలిసి మంగళవారం నాడు ఉదయం ఆరుణ పతకాలను ఏగుర వేసినారు.అనంతరం సిపిఐ నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి గడిపె మల్లేశ్ మాట్లాడుతూ భారత దేశంలో 99 సంవత్సరాల క్రితం ప్రజల హక్కుల కోసం 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో పురుడు పోసుకొని ఎన్నో నిర్బంధాలు,నిషేధాలు,కుట్ర కేసులు ఎదుర్కొని దేశ సమైక్యత సమగ్రత పరిరక్షణ లౌకికవాదాన్ని కాపాడుకునేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పాటుపడిందని వేలాది మంది నాయకులు కార్యకర్తలు ప్రజా సంక్షేమం సమసమాజ నిర్మాణం జరగాలని తమ ప్రాణాలు త్యాగాలు చేశారని మృతవీరుల త్యాగ ఫలితమే భారత కమ్యునిస్టుపార్టీ (సిపిఐ)కి ఎటువంటి అధికారం లేకపొయినా లక్షలాది ఏకరాల్లో ఎర్రజెండాలు పాతి పేదలకు భూములు పంచి ఇచ్చిన ఘన చరిత్ర సిపిఐకి దక్కిదని గడిపె మల్లేశ్ గుర్తు చేశారు. పిడిత ప్రజల పక్షాన నిలబడి అలుపెరుగని పోరాట పటిమతో ముందుకు దూసుకు పోతుందని నేటి వర్తమాన రాజకీయ పరిస్థితుల్లో ఆర్ధిక అరాచక శక్తులు చట్టసభల్లో అడుగుపెట్టి కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేదలను మరింత పేదలుగా ధనవంతుల మరింత ధనవంతులుగా తయారుచేస్తున్న పాలక ప్రభుత్వాలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు వ్యతిరేకించాలని స్థానిక సంస్థలు చట్ట సభల్లో ప్రజా గొంతుక వినిపించేందుకు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సిపిఐ నాయకులను ఎన్నుకునేందుకు ప్రజలు ఆలోచన చేయాలని సిపిఐ నిర్వహించే ప్రజా పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని గడిపె మల్లేశ్ కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొయడ కొమురయ్య, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి అయిలేని సంజీవరెడ్డి,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ,బిసి హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి ఎగ్గోజు సుదర్శన్ చారి,ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజు కుమార్,సిపిఐ మండల నాయకులు పొదిల కుమారస్వామి,ఇంద్రాల మల్లయ్య, దుద్దేడ రాజయ్య, ఎండి అక్బర్, శివరాత్రి మల్లయ్య, కాల్వల ఎల్లయ్య పొదిల కనకస్వామి,గుగ్గిల్ల మల్లేశం,తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకురాల్లు పొన్నాల స్వప్న,ఇరుగు సంధ్య, ఎఐవైఎఫ్ టౌన్ కన్వీనర్ దొంతరవేని రజిత,తదితరులు పాల్గొన్నారు

# పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే..

- **సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్.**

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 26 అక్షరం న్యూస్ :/ అధికారం ఉన్న లేకపోయినా పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండాఅని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. సిపిఐ పార్టీ 99వ ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ క్రాస్ రోడ్డులో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ వంద సంవత్సరాల సిపిఐ పార్టీ సుదీర్ఘ ప్రయాణంలో అనేక కష్టనష్టాలు వచ్చినప్పటికీ ఎర్రజెండా వన్నె ఎక్కడ తగ్గలేదన్నారు అదేవిధంగా నాటి నుంచి నేటి వరకు ఎర్రజెండా చేతబట్టి పేదలు, కార్మిక వర్గం రైతులు, నిస్సహాయుల పట్ల అనేక పోరాటాలు చేసి అండగా నిలిచిందన్నారు. అధికారం కోసం అనేక జెండాలు పుట్టుకొచ్చి కోల్పోయిన తర్వాత కనుమరుగవుతుంటాయన్నారు. కానీ పేదల ఆశాజ్యోతి అయిన ఎర్రజెండా ఎప్పటికీ అజరామరమే అన్నారు. అనంతరం సిపిఐ శ్రేణులతో కలిసి కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జాతీయ సమితి సభ్యులు శేషగిరి, సిపిఐ నాయకులు వెంపటి సురేందర్,



మిడకంటి పెద్ద వెంకటరెడ్డి , దండి రంగారావు వెన్నం భాస్కర్ వెంపటి రాము శాబాదు పెద్ద సైదిరెడ్డి చిన్న సైదిరెడ్డి, పాల్వాయి యోబు రామాచారి బియ్యాల రాజు ప్రగతి కో–ఆపరేటివ్ ఆటోనగర్ డైరెక్టర్ బుర్ర ఉప్పలయ్య ఏఐటియుసి మండల కార్యదర్శి ఆరెంపుల సతీష్ మేళ్లచెరువు శ్రీకాంత్ యువజన సంఘం నాయకులు రెబ్బగొండ్ల గోపి కృపాకర్ రాజు ఆనంద్ జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రజాపాలన



- **ఈనెల 28 నుంచి జనవరి 6వరకు కు ప్రజాపాలన కార్యక్రమం**
- **ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారుల సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి, పొంగులేటి, తుమ్మల .**

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 26 /అక్షరం న్యూస్ :/

ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం అమలకు చర్యలు చేపట్టిందని రాష్ట్ర రోడ్డు భవనాలు శాఖామంత్రి జిల్లా ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యవసాయ మార్కెటింగ్ చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవిన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో వారు ప్రజా పాలన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈనెల 28 నుండి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్ట నున్నట్లు తెలిపారు. పేద ప్రజల ఆశలు నెరవేర్చి దిశగా ప్రతి పేదవానికి సంక్షేమ పథకాల అందజేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. పథకాలు అమలు చేసి బాధ్యత అధికారులపై ఉందన్నారు. పేదవారి నుండి వచ్చే ప్రతి దరఖాస్తు సానుకూలంగా స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలని పరిధి మించితే మంత్రుల దృష్టికి తేవాలన్నారు. గత 10ఏళ్లలో రాష్ట్రంలో పేదవారికి ఇల్లు రేషన్ ఆరోగ్యశ్రీ ఉద్యోగాలు ఇవ్వలేకపోయారన్నారు. ప్రజా పాలనలో గ్రామ సభలు చేపట్టి సమస్యలకు ఒక్కొక్కటి పరిష్కరించాలన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ఎంతోమంది మహిళలకు పనులకు వెళ్లడానికి సొంత అవసరాలకు ఎంతో ఉపయోగంగా ఉందన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంచి అమలు చేస్తున్నాం అని అన్నారు. వంద రోజులు లోపే హామీలన్నీ అమలు చేస్తామన్నారు. కొత్తగూడెం జిల్లాలో పేదలు గిరిజనులు ఎక్కువగా ఉంటారని బాధ్యతగా సమయంతో టీమ్ గా విధులు నిర్వర్తించాలని అధికారులు 18గంటలు కష్టపడాలని మంత్రి తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం అని తెలిపారు . రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేస్తామన్నారు. ప్రజాపాలన పై అధికారులకు స్పష్టత రావాలని కార్యక్రమం బాగుగా జరిగిందనే కీర్తి పొందాలన్నారు. గ్రామ మండల స్థాయిలో మంచిగా పని చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందని ప్రభుత్వానికి అధికారులు రెండు కళ్ళు ప్రభుత్వంపాలసీలు చేస్తే అమలు బాధ్యత అధికారులదని అన్నారు. పథకాలు అర్హులు అందినప్పుడే తమ విధుల పట్ల సంతృప్తి కలుగుతుందని మంత్రి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు చేరువుగా పాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలో ని ప్రతి గ్రామపంచాయతీ మున్సిపాలిటీలో ప్రతి వార్డ్ లలో సభ నిర్వహించి ప్రజల నుండి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. ప్రతి వంద మందికి ఒక కౌంటర్ త్రాగునీరు తదితరు సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంకఅల ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టరాగమయి భద్రాచలం ఎమ్మెల్యే వెంకటరావు జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ మేయర్ నీరజ మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి ఉమ్మడి జిల్లాల వివిధ శాఖల అధికారులు నియోజకవర్గ మండల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు తాహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.



## కనగర్తి పాఠశాలలో ఘనంగా బాక్సింగ్ డే వేడుకలు

ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 26

(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో దాసరి పద్మ అన్నయ్య జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా బాక్సింగ్ వేడుకలను నిర్వహించారు .మొన్నటి వరకు జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ గేమ్స్ లో కనగర్తి పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి వరకు వెళ్ళడం రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం లో రెండు పతకాలు గెలవడం తో ఓదెల మండలం లో బాక్సింగ్ గేమ్ మీదా విధ్యార్థులు, క్రీడాకారులు శ్రద్ధ ఆసక్తులు పెంచుకుంటున్నారు.ఇంతకు ముందు వరకు కబడ్డీ, ఖో – ఖో లాంటి దేశీయ క్రీడల పట్ల మాత్రమే ఆసక్తి చూపే వారు కానీ నేడు ఓదెల మండలం నుండి జిల్లా లో ఉత్తమ ప్రతిభ కన బరిచిన విభాగాల్లో షాట్ పుట్ , డిస్కస్ త్రో, క్రాస్ కంట్రీ,బాక్సింగ్ లాంటి ఆటల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి వరకు వెళ్లగలిగారు.

బాక్సింగ్ లో ఉత్తమంగా రెండు కాంస్య పతకాలు సాధించడం చాలా గర్వంగా ఉంది అని పాఠశాల పి ఈ టి. విష్ణు ఆనందం వ్యక్తం చేశారు. పిల్లల మానసిక మరియు శారీరక ఎదుగదలకు ఆటలు ఎంతగానో ఉపకరిస్తాయి అని భవిష్యత్ లో ఉద్యోగాల నియామకాల్లో రాష్ట్ర స్థాయి సర్టిఫికెట్ లు ఎంతగానో ఉపకరిస్తాయి అని తెలియజేశారు. పిల్లల శరీర తత్వాన్ని బట్టి ఎవరు యే ఆటలు ఆడాలో నిర్ణయించుకుని శిక్షణ ఇస్తే మంచి ఫలితాలు అందుకోవచ్చు అని మేము ఇలా ఉత్తమ ఫలితాలు, పతకాలు గెలవడానికి అదే కారణం అని వివరించారు.రాబోయే విద్యా సంవత్సరం జాతీయ స్థాయి పోటీల్లో పథకాలు సాధించే విధంగా శిక్షణ ఇస్తున్నట్లు పిఈటి విష్ణు తెలిపారు



## మంత్రి పొంగులేటి ని కలిసి సమస్యలు వివరణ..మాజి కార్పొరేటర్ భాస్కర్..

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ డిసెంబర్ 26 / అక్షరం న్యూస్ :/ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని దానవాయిగూడెం కాలనీ 59 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జంగం భాస్కర్ మంగళవారం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి59 మరియు 60వ డివిజన్ పరిధిలో ఉన్న ఇంటి పన్నులు కరెంటు మీటర్ లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలియజేయడం జరిగింది.మంత్రి సానుకూలంగా స్పందించి మున్సిపల్ కమిషనర్ ఫోన్ చేసి వీలైనంత తొందరగా సమస్యను పరిష్కరించాలని చెప్పారు.మంత్రి శ్రీనివాస్ రెడ్డికి మాజీ కార్పొరేటర్ జంగం భాస్కర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## చెరుకుతో బయో ఫెస్టిసైడ్స్ తయారీ

- **త్వరలోనే విధి విధానాలను ప్రకటించనున్న వ్యవసాయ శాఖ...**



- **తుమ్మల యుగేందర్ స్పష్టీకరణ....**

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 26 /అక్షరం న్యూస్ :/

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ మంగళవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని రాజేశ్వరపురం మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీనీ సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్న పంటల్లో చెరుకు సాగు ప్రముఖమైనదనీ మన రాష్ట్రంలో సుమారు చెరుకు పంటను 50 వేల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేస్తూ 37 లక్షల టన్నుల చెరుకు రైతులు ఉత్పత్తి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం లోపభూయిష్ట మైన విధానాల వలన చెరుకు రైతులకు బారీ నష్టం వాటిల్లిందని సరైన దిగుబడి లేకపోవడం రవాణా చార్జీలు పెరగడం పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవటంతో చెరుకు రైతులు భారీగా నష్టపోయారని ఇపుడు రాష్ట్రంలో వున్నది రైతుల ప్రభుత్వమని ఏ ఒక్క రైతు కూడా నష్టపోయే పరిస్థితి ఉండదని అన్నారు. రాబోయే కాలంలో చెరుకు పంట ద్వారా పంచదార బెల్లం ఉత్పత్తితో పాటుగా బయో ఫెస్టిసైడ్స్ తయారీ విధానంపై చర్చలు జరుగుతున్నాయని అన్నారు.త్వరలోనే దానిపై విధి విధానాలను వ్యవసాయ శాఖ ప్రకటిస్తుందని తెలిపారు.

## అయోధ్య అక్షింతలు ఊరేగింపు...



రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్/ డిసెంబర్: 6

ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో మంగళవారం అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను ఊరేగింపుగా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి చేర్చారు ఈ సందర్భంగా సర్పంచ్ నిమ్మ లక్ష్మి ఆధ్వర్యంలో సీతారామ చంద్రస్వామి దేవాలయం నుండి ఊరేగింపుగా సాయిబాబా ఆలయం వద్దకు ఊరేగింపుగా వచ్చి స్వామివారి అక్షింతలను పల్లకిలో తీసుకొనితిరిగి వెళ్లారు భక్తులు భజన పాటలు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సూర నర్సయ్య ఉప సర్పంచ్ మహేందర్ మాజీ సర్పంచ్ దొమ్మాటి నరసయ్య భక్తులు బొలగం శ్రీనివాస్ బొమ్మిడి స్వామి మంతురి శ్రీనివాస్ లద్దు నూరి హనుమాన్లుపాల్గొన్నారు.

# కల్పవృక్ష నారసింహ దర్శనం కొరకు పోటెత్తుతున్న జనం..

- సాలగ్రామ అభిషేకంలో తండోపతండాలుగా పాల్గొన్న భక్తులు ....
- ముడుపులు కట్టుకొని మొక్కులు చెల్లించుకుంటున్న వైనం ...



భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం/ డిసెంబర్ 26/ అక్షరం న్యూస్ : గో గోవింద కల్ప వృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమంలో ఈరోజు మంగళవారం విశేష పూజలు నిర్వహించడం జరిగినది.సాలగ్రామమూర్తికి విశేషంగా అభిషేకాలను నిర్వహించి అభిషేక తీర్థాన్ని భక్తులకు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా నృసింహ సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డా.కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ గో – గోవింద కల్పవృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమంలో ప్రతిరోజు విశేష పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయని అందులో భాగంగానే ఈరోజు అభిషేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగినదని అన్నారు. ఎన్నో మహిమలు చూపుతున్న కల్పవృక్ష నారసింహ సాలగ్రామమూర్తికి ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి అనేకమంది భక్తులు ముందుగానే చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారని అన్నారు. అలానే సాలగ్రామ దర్శనం కొరకు వచ్చిన భక్తులందరికీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో ప్రతి నిత్యం ఉచిత అన్నదానాన్ని అందిస్తున్నామని అన్నారు. ఇక్కడ ఏది కోరితే అది జరుగుతుందని టీవీ లో చూశామని గతం లో మా బంధువులు వచ్చి ఇక్కడ అభిషేకం, పూజలు చేశాక వారికి 12 సంవత్సరాలుగా సంతానం లేని వారికి సంతానం కలిగిందని, మేము కూడా సంతానం కోసం ముడుపులు కట్టడానికే వచ్చామని ఎన్ని ఆసుపత్రులు తిరిగినా ఫలితం లేని ఎంతో మందికి సాలగ్రామ తీర్థం తీసుకున్నాక సంతానం కలిగిందని అందుకే శ్రీకాకుళం నుండి వచ్చామని కొందరు భక్తులు చెప్పడం నిజంగా ఆశ్చర్యం కలిగించింది.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంస్థ సభ్యులు సేవలందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో, సంస్థ వ్యవస్థాపకులు డా.కృష్ణ చైతన్య స్వామి, అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ :వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్



(హన్మకొండ జిల్లా / ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్/అక్షరం న్యూస్ : వరంగల్ ఇంచార్జీ పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఆధ్వర్యంలో వరంగల్ ఎంపీ ఆస్పరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఖమ్మం నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో గెలిచి రాష్ట్ర సమాచార,రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకుగాను రామకృష్ణ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశాడు.డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి 2014 నుంచి 2019 వరకు లోక్ సభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించాడని ఖమ్మం నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందినందుకుగాను శ్రీనివాస రెడ్డికి మంత్రి పదవి బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషకరమని అన్నాడు.మన రాష్ట్రంలో ఇండ్లు లేకుండా చాలామంది ప్రజలు బాధలు పడుతున్నారని టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని ఇకనుండి ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ఇల్లు లేని వారికి తప్పకుండా మంత్రి ఇల్లు ఇప్పిస్తారని ఎవరికీ అన్యాయం జరగదని అందరూ ధైర్యంగా ఉండాలని రామకృష్ణ అన్నాడు.

## భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవం



కోహిన/సిద్దిపేట,డిసెంబర్ 26(అక్షరం న్యూస్) భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవం కోహెడ మండలంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వ్యవస్థాపక జెండా ఆవిష్కరణలో సీనియర్ కామ్రేడ్ వేల్పుల మల్లయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బోనగిరి శంకర్ గారు, వేల్పుల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల రాజకీయ పర్వాన్ని పూర్తి చేసేందుకు వడివడిగా అడుగులు వేస్తుందని తెలిపారు.ఆనాటి బ్రిటి సామ్రాజ్యానికి వ్యతిరేకంగా తొలి విప్లవ కిరీటం సిపిఐ పార్టీ అని తెలిపారు ఆనాటి నుంచి ఈనాటి వరకు పెట్టుబడిదారీ, బూర్జ వ వ్యవస్థలకు వ్యతిరేకంగా నినదీస్తూ, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాల విధానాలను ఎండగాడుతూ, కార్మిక మహిళా, యువజన, విద్యార్థి తో పాటు బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ సిపిఐ అని వారు తెలిపారు జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించుకొని కేక్ కట్ చేసుకుని సంబరాలను జరుపుకున్నారు. బాల్ రెడ్డి, చిట్యాల శేఖర్, అంతయ్య, రాజేశం, వెంకటయ్య, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పిల్లి రజిని తదితరులు పాల్గొనడం జరిగింది

## ప్రభుత్వ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలు..




హుస్నాబాద్ /సిద్దిపేట డిసెంబర్ 26(అక్షరం న్యూస్ )

హుస్నాబాద్ పరిధిలోని జిల్లెల్లగడ్డ గ్రామ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాలకు అడ్మిషన్లు ఉన్నాయని ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను గురుకుల పాఠశాలలో చేరాలనుకునే విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు సమర్పించాలని ఆయనకు తెలియజేశారు. చివరి తేదీ 06-01-2024 ఉందని అన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# నెహ్రూ కప్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

- పోటీలను లాంచనంగా ప్రారంభించిన డా.శ్రీ తాళ్లూరి రాజా శ్రీకృష్ణ ( యూఎస్ఏ )



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 26 /అక్షరం న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మంగళవారం 28 వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతీదేవి స్మారక రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. నెహ్రూ కప్ వ్యవస్థాపకులు వాతాడి దుర్గా అశోక్, తోటమల్ల బాలయోగి అధ్యక్షతన జరిగిన క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ వేడుకలో శ్రీ డా.తాళ్లూరి రాజా శ్రీకృష్ణ ( యు.ఎస్.ఎ ) ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి ప్రధానమని తెలిపారు. దాదాపు 28 సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంతంలో నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నెహ్రూ నిర్వాహకుల సేవలను ప్రశంసించారు. మున్ముందు కూడా ఈ టోర్నమెంట్ కు తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ శ్రీమతి వరలక్ష్మి సాయిరాం మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో క్రీడలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయని తెలిపారు. శరీరధారుఢ్యానికి, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయి అన్నారు. ఐటిసి పి.ఎస్.పి.డి హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ హెడ్ చెంగల్ రావు మాట్లాడుతూ... ఇటువంటి క్రికెట్ పోటీలు నిర్వహణ ద్వారా ఎంతో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. నెహ్రు కప్ వ్యవస్థాపకులు వాతాడి దుర్గా అశోక్, తోటమల్ల బాలయోగి మాట్లాడుతూ... నెహ్రూ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీ, పట్టణ ప్రముఖులు యోగి సూర్యనారాయణ, టిడిపి నాయకులు ఎస్.కె అజీమ్, కుంచాల రాజారాం, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, నెహ్రు కప్ గౌరవ సలహాదారులు ఉడత రమేష్,సీనియర్ క్రికెటర్ వివిఎస్ సత్యనారాయణ, ఐటిసి బిపిఎల్ కాంట్రాక్టర్ సత్యనారాయణ, డిగ్రీ కళాశాల లెక్చరర్ వి.కామేశ్వరరావు, సిపిఎం నాయకులు బి.రంగారెడ్డి, వెంకట్ రెడ్డి, నెహ్రూకప్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కన్వీనర్ ఎస్ కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం ( సిద్దు ), సహాయ కార్యదర్శులు గుమ్మూలూరు శ్రీనివాసరావు, బాల మురళి కృష్ణ, తోటమల్ల సురేష్ బాబు, న్యాయవాది పి. తిరుమలరావు, ఆనంద్ పాల్, చందు, గోపి,బిట్టు, ప్రసాద్, సీతారామరాజు, సుంకర శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.కాగా తొలి రోజు జరిగిన స్నేహపూర్వక మ్యాచుల్లో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం జట్టు ప్రెస్ జెట్టుపై గెలుపొందింది

# విద్యాశాఖను గాలికి వదిలేసిన ప్రభుత్వం

- బి.ఆర్. ఎస్.వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్



కోహెడ సిద్దిపేట డిసెంబర్ 26(అక్షరం న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు వారాలు గడుస్తున్న ఇప్పటివరకు కీలకమైన విద్యాశాఖ మంత్రి లేకుండా ప్రభుత్వం గాలికి వదిలేసిందని బిఆర్ఎస్వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ శ్రీనివాస్ అన్నారు.కోహతెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు వారాలు గడుస్తున్న ఇప్పటివరకు కీలకమైన విద్యాశాఖ మంత్రి లేకుండానే ప్రభుత్వం ఏర్పాటయింది కోహెడ మండలం రామచంద్రపురం గ్రామంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు వారాలు గడుస్తున్న ఇప్పటివరకు కీలకమైన విద్యాశాఖ మంత్రి లేకుండానే ప్రభుత్వం ఏర్పాటయింది పేదవారికి విద్య అందని ద్రాక్షగా ఉండే కానీ 2014 లో కెసిఆర్ గారి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తెలంగాణ రాష్ట్రంలో విద్యా విధానంలో నూతన ఒరవడిని సృష్టించింది 1000 దాకా గురుకులాలను ప్రవేశపెట్టి ప్రతి పేద విద్యార్థికి విద్యను అందుబాటులోకితీసుకురావడం జరిగింది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం కార్యక్రమాన్ని కూడా చేపట్టింది. ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి విద్యాశాఖ మంత్రి లేదు విద్యాశాఖ పై సమీక్షలు లేవు కార్పొరేట్ విద్యాసంస్థలు వచ్చే సంవత్సరం అడ్మిషన్లు ఇప్పటికే ప్రారంభించుకోడం జరిగింది ఇప్పటి నుండే డొనేషన్ల పేరుతో కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజుల దోపిడితో అడ్మిషన్లు తీసుకుంటుంది కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు అడ్డు అదుపు లేకుండా పోయింది

**విద్యాశాఖ మంత్రి లేకుండా ఇప్పటివరకు విద్యాశాఖ పై సమీక్ష కూడాచేయలేకపోయారు**

కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలకు పేద మధ్యతరగతి తల్లిదండ్రులు అధిక ఫీజులు కట్టలేక తీవ్ర ఒత్తిడికి లోనవుతుంటారు ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నియమించి వీటి అన్నింటి పై సమీక్షను నిర్వహించే తీరిక ఈ ప్రభుత్వానికి లేదా ? అసలు ఈ ప్రభుత్వం విద్యాశాఖను గాలికి వదిలేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుంది విద్యా వ్యాపారానికి అడ్డుకట్టలు వేసేది ఎప్పుడు ఫీజుల నియంత్రణపై సమీక్ష నిర్వహించేది ఎప్పుడు? విద్యా సంవత్సరం పూర్తిగా వస్తుంది రానున్నది పరీక్షల కాలం ఇప్పటికైనా విద్యా శాఖను ఏర్పాటు చేసి విద్యార్థులు చివరి సంవత్సరము పరీక్షలకు హాజరయ్యేటప్పటికి హాల్ టికెట్లు ఇవ్వకుండా కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు అధిక స్థాయిలో కట్టించుకోవడానికి తల్లిదండ్రుల విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడిని పెంచుతుంది తల్లిదండ్రులు గాని విద్యార్థులు గాని విద్యాశాఖ మంత్రి గారిని సంప్రదిస్తామంటే ఈ రాష్ట్ర ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి లేరు విద్యార్థుల బాధలు అధిక ఫీజులు కట్టలేని తల్లిదండ్రుల బాధలు ఎవరికి చెప్పుకోవాలి ?అసలు ఈ ప్రభుత్వం విద్యాశాఖను ఏర్పాటు చేస్తుందా ? లేదా ? విద్యాశాఖ నిర్వహించే శక్తి సామర్థ్యాలు ఉన్న వారు లేరా ? అని ప్రశ్నించారు త్వరలో విద్యాశాఖ మంత్రినీ నియమించి విద్యార్థుల పట్ల ఈ ప్రభుత్వనికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి . లేదంటే విద్యార్థి ఉద్యమాల ద్వారా విద్యాశాఖ మంత్రిని నియమించుకునే పరిస్థితి ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఏర్పడుతుంది.

# అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో తుమ్మలకు ఘన సన్మానం



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 26/ అక్షరం న్యూస్ :/

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ నాయకులు బమ్మిడి శ్రీనివాస్, అఖిల భారత యాదవ మహాసభ కార్యదర్శి వీర్ల వరప్రసాద్ టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి, మంత్రి క్యాంపు కార్యాలయంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు, సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా బమ్మిడి శ్రీనివాస్ తన చేతుల మీదుగా తయారుచేసిన తుమ్మల చిత్రకళాఖండమును తుమ్మలకు బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ కురుమ యాదవులు మాట ఇస్తే మాట మీద నిలబడతారని గత ప్రభుత్వ%శీ% ఎన్ని ప్రలోభాలు పెట్టినప్పటికీ ఇటీవల జరిగిన ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా యాదవ కురుమలు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ను ఇచ్చి గెలిపించారని వారిని తప్పక కాంగ్రెస్ పార్టీ గుర్తుపెట్టుకుంటుందని వారి ఆశయాలు కోరికలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ప్రత్యేకంగా బీసీ వర్గాలను ప్రోత్సహించి ఆదరించే మహా వ్యక్తి తుమ్మల అని ఉమ్మడిఖమ్మం జిల్లా అభివృద్ధి విషయంలో నలుమూలల తుమ్మల మార్క్ కనబడుతుందని, చిన్న పల్లెటూరులో కూడా అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు గొర్రెల పంపిణీ పథకం కొరకు డీడీలు తీసి ఉన్న లబ్ధిదారులకు రెండు లక్షల రూపాయలు నేరుగా వారి అకౌంట్లోకి బదిలి చేయాలని గొర్రెల మార్కెట్ యార్డు అభివృద్ధి చేయాలని కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాలకు గొర్రెలకు బదులు పాడి గేదెలు ఇప్పించాలని మల్లి బాబు యాదవ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దుబాకుల శ్రీనివాస్ దుబాకుల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ పల్లె బోయిన చంద్రం మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు జంగాల రవికుమార్ మూడుముంతల గంగరాజు పొదిల పెద్ద పాపారావు సత్తి వెంకన్న,పాపయ్య పొదిల భిక్షం పల్లెబోయిన పు.1ల్లారావు రవినరసింహారావు రేఖ మురళి వడ్డేపూడి మల్లికార్జున్ మంద నాగేశ్వరరావు బాతుల సుధాకర్ చంద్రకాని వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు

## రైతుబంధు వెంటనే విడుదల చేయాలి... బండి రమేష్



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ డిసెంబర్ 26/ అక్షరం న్యూస్ :/

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు బంధును వెంటనే విడుదల చేయాలని అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇండ్లు ఇండ్ల స్థలాలు సన్న చిన్న కారు రైతులకు రుణమాఫీ చేయాలని సిపిఎం పార్టీ పాలేరు నియోజకవర్గం ఇన్చార్జి బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం సిపిఎం పార్టీ కామంచికల్ గ్రామ శాఖ సమావేశం చెరుకూరి వెంకట నరసయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. పేదలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్ళందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలతో పాటు వాళ్ల పేరుతో ఐదు లక్షల రూపాయలు రేషన్ కార్డు లేని వారందరికీ తెల్ల రేషన్ కార్డు వెంటనే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జోన్ ల్ ఇంచార్జ్ పొన్నగంటి సంగయ్య పార్టీ మండల నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు చెరుకూరి మురళీకృష్ణ శాఖ కార్యదర్శి అనంతనేని వీరయ్య గండు లక్ష్మీనారాయణ హనుమంతు శేషగిరి ఉండేటి లక్ష్మి నువ్వుల కృష్ణయ్య కొమ్మినేని నాగేశ్వరరావు చెరుకూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ 99 వ ఆవిర్భావ దినోత్సవం




ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 26

(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం సిపిఐ ఓదెల మండల కార్యదర్శి కోడం స్వామి ఆధ్వర్యంలో పొత్కపల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ భారీ ఊరేగింపుగా చేసిజండా ఆవిష్కరించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ సదానందం హాజరు అయ్యారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్ర నిజాం నవాబు రజాకార్లను సైతం తరిమికొట్టినటువంటి పార్టీ సిపిఐ అని లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి తెలంగాణ విముక్తి కొరకు పోరాడినటువంటి పార్టీ ఈ పార్టీ 1925 డిసెంబర్ 26వ తారీకు రోజున ఆవిర్భవించింది అని అన్నారు

మరియు సిపిఐ ఓదెల మండల కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 రోజున డిసెంబర్ 26 తారీకు రోజున ఆవిర్భావించిన సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా ప్రతి గ్రామాన వాడ వాడకు ఈరోజు జెండా పండుగ చేయడం జరుపుతున్న ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు అదేవిధంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర పార్టీ కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ప్రజల పక్షాన పోరాడుతారని పిలుపునిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నుంచి కామ్రేడ్ తాండ్ర సదానందం ఎంపిక పోటీ చేయవలసిందిగా ఓదెల మండల నుంచి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల శాఖ సహకార కార్యదర్శి ఆల శ్రీనివాస్ రెడ్డి పొత్కపల్లి గ్రామ శాఖ కార్యదర్శి సమ్మెట నాగేందర్ సూత్రాల స్వామి తుమ్మల సదయ్య తోపాటు భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలి ఏసిపి




ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 26(అక్షరం న్యూస్)

వార్షిక తనిఖీలలో భాగంగా పొత్కపల్లి పోలీసు స్టేషన్ ను మంగళవారం తానిఖీ చేసినా పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్ ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు అనంతరం రిసెప్షన్, బ్లూ కోల్ట్, క్రైమ్ టీం, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, స్టేషన్ రైటర్ , క్రైమ్ రైటర్, ప్రాసెస్, సమన్స్, వారెంట్స్ ఆఫీసర్, సెక్షన్ ఇంచార్జ్, టెక్ టీం, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్,ఎస్ హెచ్ ఓ వర్టికల్స్ పనితీరుని సిసి టిఎన్ఎస్ తెక్డా టుం, అప్లికేషన్ల పనితీరుని పరిశీలించారు ఈ నేపథ్యంలో సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.పెండింగ్ కేసుల ఫైల్స్, రికార్డులను పరిశీలించారు. అలాగే నేరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందుబాటులో ఉన్న నూతన టెక్నాలజీ సాయంతో ఎటువంటి కృష్ణతరమైన కేసులైన త్వరగా పరిష్కరించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటు లో ఉంటూ చట్టపరిధిలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. 100 డయల్ ఫిర్యాదులపై తక్షణమే స్పందన ఉండాలని, బీట్లు, పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై మరియు గంజాయి మత్తు పదార్థాల పైనా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ తో పాటు సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఎస్ఐ శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల ఆత్మ గౌరవం నిలబెట్టే విధంగా పాలన చేస్తా.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ డిసెంబర్ 26 /అక్షరం న్యూస్ :/ గిరిజనుల ఆత్మ గౌరవం నిలబెట్టే విధంగా పరిపాలన ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథ కార్యాలయానికి వెళ్లిన మంత్రి నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కృతజ్ఞత సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు ఎక్కువ శాతం గిరిజనులకు మౌలిక సదుపాయాలు కల్పన కోసం పాటుపడిన విషయం గుర్తు చేశారు.ఇప్పుడు మీ అందరి సహకారంతో కాంగ్రెస్ పార్టీలో అవకాశం వచ్చిందని శాయి శక్తులా ప్రయత్నించి గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. గత పాలకులు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాన్ని మీరు ఎండగట్టారని ఎన్నికల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ కాపాడుకునేందుకు నా గెలుపుకు కృషి చేసిన విషయాన్ని నేను ఎప్పుడూ మర్చిపోను అన్నారు పేదలు బడుగు బలహీన వర్గాల ఆశయాలకు అనుగుణంగానే పాలన ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రజాపంథ నాయకులు పోటు రంగారావు మాజీ శాసనసభ సభ్యులు గుమ్మడి నరసయ్య సాదు రమేష్ రెడ్డి చావ నారాయణరావు శెట్టి రంగారావు జంగం భాస్కర్ న్యూ డెమోక్రసీ నాయకులు వెంకటేశ్వరరావు రాయల చంద్రశేఖర్ గుర్రం అచ్చయ్య ఆవుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఎంప్లాయిస్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ భవనాన్ని ప్రారంభించినా :వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని..



హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :హన్మకొండ లోని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం హన్మకొండ విజయ టాకీస్ ఎదురుగా గౌరవ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ హస్పిటల్ పైన గౌరవ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ మరియు రేవూరి ప్రకాష్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ముదిరాజ్ అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తానని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎం. ఇ. పి. ఏ. మెప వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కమిటీ సభ్యులు రెగూరి మొగిలి ముదిరాజ్, కట్ల శ్రీనివాస్ ముదిరాజ్, అల్లం వేణు, అశోక్, రవీందర్, గౌనెల్ బిక్షపతి, సంబరజు, బలబోయిన రమాదేవి, సంగీత, సహదేవ్, ఈశ్వర్, పిట్టల రోజా, శ్రీనివాస్ ముదిరాజ్, ఐలేష్, కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలే సీపీఐ ఆయుధం

- త్యాగాలతోపునీతమైన చరిత్ర సిపిఐది....
- ప్రజాఉద్యమాలకు పార్టీ శ్రేణులు అనునిత్యం పునరంకితం కావాలి...
- అమరుల త్యాగాలు వృదాకానివ్వం-
- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం...
- పాల్వంచలో లో ఘనంగా సీపిఐ 99వ వార్షికోత్సవాలు...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పాల్వంచ/ డిసెంబర్ 26/ అక్షరం న్యూస్ :

ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పునరుద్ఘాటించారు. సిపిఐ 99వ ఆవిర్భావ వార్షికోత్సవాలను పాల్వంచలోనీ చంద్ర రాజేశ్వరరావు భవన్ (సీపీఐ కార్యాలయం వద్ద) ఘనంగా నిర్వహించారు. కార్యలయం ఎదుట అరుణపతకని ఆవిష్కరించి, 99వసంతాల ప్రత్యేక కేకే ను కట్ చేశారు. అనంతరము వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన అరుణ పతకాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో అయిన మాట్లడుతూ కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టలకే ఉంది అన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అప్పటి రజాకార్ల, భూస్వాముల, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని పంచి బాంచన్ దొర నీకాల్మోకుత అని బతికే బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐదన్నారు. అధికారం




ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. 99ఏండ్ల సుధీర్ఘ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మికవర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషిమరువలేనిదన్నారు. లిఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమలీ సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, గుండాల నాగరాజు, సుధాకర్, సీపీఐ, ప్రజాసంఘాలు నాయకులు వేముల కొండలరావు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శీను, నరహరి నాగేశ్వరరావు, ఉపేంద్ర చారి, రాకేష్, వైఎస్ గిరి, జ్యోతుల రమేష్, కోరే కృష్ణ, చేరాలు, బిక్కులాల్, సంఘమిత్ర, మన్నెం వెంకన్న, పున్నరావు, అశోక్, ఇట్టి వెంకట్రావు, జకరయ్య, వర్క అజిత్, రాజు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, వెంకన్న, సాయి, రవి, కిరణ్, సూరజ్, కొత్త సురేష్, నల్లురి సురేష్, వీసం రవిలి తదితరులు పాల్గొన్నారు.

# కష్టజీవుల కోసం పనిచేసేది ఎర్రజెండానే..

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జువారి రమేష్

జఫర్ గడ్, డిసెంబర్26, అక్షరంన్యూస్ : జనగామ జిల్లా జఫర్ గడ్ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99వ వారోత్సవాలను పురస్కరించుకొని పార్టీ సీనియర్ నాయకులు చంద్రమౌళి చేత జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు. మండలంతో పాటు పలు గ్రామాల్లో జెండావిష్కరణలు చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా జువారి రమేష్ మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రభుత్వాలపై ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తూ ఎన్నో నిర్బంధాలను ఎదురుకొని కార్మికుల హక్కుల కోసం కష్టజీవుల హక్కుల కోసం మరియు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణలో జరిగినటు వంటి తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో ఉండి దున్నేవాడికే భూమి కావాలని ఎర్ర జెండా చేతబట్టి అనేక ఉద్యమాలు చేసి 10 లక్షల ఎకరాలు భూమి పంచిన చరిత్ర ఎర్రజెండాదే అని సిపిఐ పార్టీ ముందుకు నడిచిందన్నారు. ప్రభుత్వాలు మారిన పాలన విధానంలో మార్పు జరగాలని ముక్తకంఠంలో నినదించి ప్రజలను ఐక్య పరిచి ముందుకు సాగి ఎన్నో సమస్యలు పరిష్కరించిందన్నారు. ఉద్యమాల పార్టీ సిపిఐ నేటికీ ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్య పరిష్కారం కొరకు ఉద్యమిస్తుందన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టిన ఏ ఒక్క ప్రభుత్వం బ్రతికి బట్ట కట్ట లేదన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రజల నడ్డి విరుస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు అమ్మేసుకుంటూ హక్కులను అన్నారు.ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇంటికి ఒక్కటి కూడా పోవడం సిగ్గుచేటు అన్నారు.రాబోయే కాలంలో బిజెపిని గద్దె దించడం కొరకు భారత ప్రజలు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అజయ్ మంద బుచ్చయ్య ముసలయ్య తాడేం వెంకటయ్య ఎండి యాకు పాషా తదితరులు పాల్గొన్నారు.

# జోడి ఆంజనేయస్వామి దేవాలయం నందు హుండీ లెక్కింపు, వ్యాపార టెండర్...!

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 26 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయం లో హుండీ లెక్కింపు మంగళవారం రోజున జరిగినది ఇట్టి హుండీలు విప్పి లెక్కించగా రూపాయలు 4,12,899 వచ్చినవి ...ఇట్టి హుండీ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త గౌరిశెట్టి మహేందర్, ఆలయ మాజీ ధర్మకర్త చేపూరి నాగరాజు, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎండపల్లి మారుతి, పెద్దపల్లి డివిజన్ పరిశీలకులు ఆర్.సుజాత, మరియు ఆలయ అర్చకులు, సిబ్బంది వీరితోపాటు సత్య సాయి సేవ సమితి(సిరిసిల్ల శాఖ) భక్తులు పాల్గొన్నారు.... అనంతరం లీఫీల్డ్ టెండర్లు రక్షించుకున్న వస్తాద్ రాజేష్. బాలరాజు జోడి ఆంజనేయస్వామి దేవాలయము నందు నిర్వహించిన దుకాణం కు టెంకాయలు,పూజసామాన్లు,మరియు దీక్ష సామాన్లు అమ్ముకోను హక్కు 1సంవత్సరం పాటు



వేలమునకు సిల్డ్ టెండర్ హెచ్చుపాట రూ,,లు 12,52,221వేసినందున వస్తాద్ రాజేష్ తండ్రి పేరు బాలరాజ్ గ్రామము వేములవాడ అనునాథుడు టెండర్ దక్కించుకోవడం జరిగినది ... కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయ ధర్మకర్త గౌరిశెట్టి మహేందర్, ఆలయ మాజీ ధర్మకర్త చేపూరి నాగరాజు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎండపల్లి మారుతి, పెద్దపల్లి డివిజన్ పరిశీలకులు ఆర్.సుజాత, మరియు ఆలయ అర్చకులు, సిబ్బంది వీరితోపాటు సత్య సాయి సేవ సమితి(సిరిసిల్ల శాఖ) భక్తులు పాల్గొన్నారు....

# మంత్రి కొండ సురేఖను కలిసిన రిటైర్ ఎంప్లాయిస్ అసోసియేషన్



హన్మకొండ జిల్లా/ రాంనగర్/ అక్షరం న్యూస్ : జిల్లాలోని ఉమ్మడి సమస్యలు పరిష్కరించండి. ఈరోజు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి గోపాలపురం మరియు ఓరుగల్లు వినియోగదారుల రక్షణ సమితి విద్యారణ్యపురి గోపాలపురం హనుమకొండ జిల్లా ఉభయ సంస్థల పక్షాన గౌరవనీయులు శ్రీమతి కొండా సురేఖ మంత్రి ని రాంనగర్ లోని స్వగృహములో కలుసుకొని శాలువాతో సత్కరించి జిల్లాకు సంబంధించిన ఉమ్మడి సమస్యలపై వినతి పత్రములు సమర్పించుట జరిగినది. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఏకైక రీజనల్ సైన్స్ సెంటర్ హంటర్ రోడ్ లో ఏర్పాటు చేయబడినది నిధుల కొరత సిబ్బంది కొరత పరికరాల కొరతతో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అందించవలసిన ప్రధాన కేంద్రం కనుక పూర్తిస్థాయిలో అన్ని పరికరాలు పనిచేయువిదంగా మరమ్మత్తులు చేపట్టుట సిబ్బంది కొరత నిధుల కొరతను తీర్చుటకు ప్రభుత్వ పక్షాన చొరవ చూపాలని వినతి పత్రం సమర్పించుట జరిగినది. రెండవది తెలంగాణలో రెండవ అతిపెద్ద నగరమైన త్రినగరిలో వయోవృద్ధులకు డే కేర్ సెంటర్ లను వరంగల్ హనుమకొండ కాజీపేట లలో ఏర్పాటు చేయుట ద్వారా పెరుగుతున్న వయోవృద్ధుల జనాభాకు అన్ని హంగులతో ఏర్పాటు చేయుట కు గానూ వినతిపత్రం సమర్పించుట జరిగినది. మూడవది వరంగల్ హనుమకొండ పట్టణములలో ప్రభుత్వ ఆసుపత్రులు ప్రధానంగా ఎంజీఎం రీజినల్ ఐ హాస్పిటల్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీకేమ్ ఆసుపత్రి ఈఎస్ఐ ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కెఎంసి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల మరియు టీబీ హాస్పిటల్ లు పనిచేయుచున్నవి కానీ పరిపాలనలో అభివృద్ధి సలహా కమిటీలు గౌరవ కలెక్టర్ చైర్మన్గా అభివృద్ధి సలహా కమిటీలు పని చేయవలసి ఉన్నది ప్రభుత్వ ఉదాసీనత గత పాలకుల నిర్లక్ష్యం మరల ఆసుపత్రి నిర్వహణలో రోగులకు మెరుగైన సమర్థవంతమైన సేవలు అనుకున్న స్థాయిలో అందుట లేదు కనుక ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి వెంటనే అభివృద్ధి సలహా కమిటీలను గౌరవ కలెక్టర్ చైర్మన్ ల ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు జిల్లా అధికారుల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయుటకు వెంటనే తగు ఆదేశాలు జారీ చేయగలరు 2021 లో గౌరవ జిల్లా న్యాయమూర్తి జిల్లా కలెక్టర్ సూపరెంట్ తో ప్రత్యేక ఓపి విభాగమును ప్రారంభించి ఉన్నారు 2007 తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2011 నియమావలిని అనుసరించి జిల్లా ఆసుపత్రి ఎంజీఎంలో అన్ని విభాగాలు సౌకర్యాలతో వృద్ధులకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయుటకు చట్టం సూచించుచున్నది కనుక చట్టం అమలు ద్వారా వృద్ధులకు ప్రత్యేక వార్డు ద్వారా వైద్య సేవలు అందించుటకు తగు ఆదేశాలు జారీ చేయుటకు గాను వినతి పత్రములు సమర్పించుట జరిగినది. ఈ కార్యక్రమములో ఉభయ సంస్థల పక్షాన శ్రీ తేరాల యుగంధర్ కార్యదర్శి నేతృత్వంలో శ్రీ గంటి సాంబయ్య అనగం జనార్ధన్ వర్ధిల్లి మల్హాల్ గంగారపు యాదగిరి పిట్టల సాంబయ్య మార్త రవీందర్ గౌడ్ జి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య ప్రతిష్ఠాపనకు ప్రభాస్‌కు ఆహ్వానం

### పలువురు సినీ ప్రముఖులకు ఆహ్వానాలు

హైదరాబాద్,డిసెంబర్26అక్షరం న్యూస్

యోధ్య రామాలయం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు సాగుతున్నాయి. వచ్చే ఏడాది జనవరి 22న విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా జరుగనున్నది. ఈ వేడుకలకు ఓ వైపు చకాచకా ఏర్పాట్లు సాగుతున్నాయి. మరో వైపు శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ వేడుకకు హాజరుకావాలని ప్రముఖులకు ఆహ్వానాలను పంపుతున్నది. ఇందులో భాగంగా ఇప్పటికే దేశంలోని పలువురు రాజకీయ నేతలకు ఆహ్వానాలు అందిన విషయం తెలిసిందే. తాజాగా సినీపరిశ్రమకు చెందిన పలువురు స్టార్స్‌కు ఆహ్వానాలు అందాయి. ఆదిపురుష్' సినిమాలో శ్రీరాముడి పాత్రను పోషించిన దక్షిణాది పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కు తాజాగా ఆహ్వానం అందింది. ఆయనతోపాటు కన్నడ స్టార్ యశ్, బాలీవుడ్ స్టార్స్ రణ్‌బీర్ కపూర్, ఆలియా భట్, అజయ్ దేవ్‌గణ్, సన్నీ దేవోల్, టైగర్ ష్రాఫ్, ఆయుష్మాన్ ఖురానా కూడా అతిథుల జాబితాలో ఉన్నట్లు సినీ వర్గాల సమాచారం. ఇటు అమితాబ్ బచ్చన్, అక్షయ్ కుమార్, చిరంజీవి, రజినీకాంత్, మోహన్‌లాల్, సంజయ్ లీలా బన్సాలీ, మాధురి దీక్షిత్, అనుపమ్ ఖేర్, ధనుష్, రిషభ్ శెట్టికి కూడా ఆహ్వానాలు అందినట్లు నిర్మాత మహావీర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

జనవరి 22న ఆలయంలో ప్రాణ ప్రతిష్ఠకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జనవరి 16న వేడుకలు మొదలై.. అదే నెల 22న ముగియనున్నాయి.జనవరి 15 నాటికి వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ పేర్కొన్నారు. 22న గర్భాలయంలో రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్టాపన జరుగనుండగా.. ప్రధాని మోదీ హాజరవనున్నారు. ఈ వేడుకకు రాజకీయ నాయకులతోపాటు బౌద్ధ మత గురువు దలైలామా, ముఖేష్ అంబానీతో పాటు నటీనటులు, పారిశ్రామికవేత్తలు, ప్రముఖులు హాజరవనున్నారు. మరో వైపు అయోధ్య రామాలయం ప్రారంభోత్సవ నేపథ్యంలో దేశమంతా వేడుకలు నిర్వహించనున్నారు.





# పుష్ప-2 షూట్‌లో బిజీగా అల్లు అర్జున్

### తదుపరి చిత్రంపై ఇప్పటి నుంచే ప్లాన్

హైదరాబాద్,డిసెంబర్26అక్షరం న్యూస్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం 'పుష్ప-2' చిత్రంతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్‌సిటీలో చిత్రీకరణ జరుగుతోంది. జాతర నేపథ్యంలో సాగే పాటను చిత్రీకరిస్తున్నారు. అల్లు అర్జున్, రష్మిక మందన్నాపై ఈ పాటను చిత్రీకరిస్తున్నారు. వచ్చే ఏడాది ఆగస్టు 15న విడుదల చేసేలా షూటింగ్ పార్ట్ పూర్తి చేస్తున్నారు. పుష్ప-2 తర్వాత బన్నీ చేయబోయే చిత్రం గురించి ఓ ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతోంది. జవాన్ తో సూపర్‌హిట్ అందుకున్న యంగ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ నెక్స్ట్ ప్రాజెక్ట్ ఉంటుందని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ఉండబోతోందట. ఇందులో బన్నీ ఓ కొత్త లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. వచ్చే ఏడాదిలో ఈ చిత్రం ప్రారంభించాలని అట్లీ అనుకుంటున్నారట. ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నాయనీ.. త్వరలోనే దీనికి సంబంధిత వార్తలు వెల్లడించనున్నారని టాక్ వినిపిస్తోంది. 'పుష్ప 2' షూటింగ్ పూర్తి కాగానే అట్లీ ప్రాజెక్ట్‌పై బన్నీ పూర్తి దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. 'జవాన్' విజయం సాధించిన సందర్భంగా అల్లు అర్జున్ జవాన్ టీమ్‌ను అభినందిస్తూ ట్వీట్ చేశారు. ఆ పోస్ట్‌కు అట్లీని, మ్యూజిక్ దర్శకుడు అనిరుద్ధ్‌ను ట్యాగ్ చేసి 'నా సినిమాకు కూడా ఇలానే మ్యూజిక్ అందించాలని పేర్కొన్నారు.




# రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తండేల్

హైదరాబాద్,డిసెంబర్26అక్షరం న్యూస్

టాలీవుడ్‌లో త్వరలో సందడి చేయబోతున్న క్రేజీ కాంబోల్లో ఒకటి అక్కినేని నాగచైతన్య -చందూ మొండేటి. తాజాగా ఈ ఇద్దరూ రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తండేల్ మూవీ చేస్తున్నారని తెలిసిందే. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చైతూ మాస్ లుక్‌లో కనిపిస్తూ అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. లైట్స్ ఆన్.. స్టార్ట్ కెమెరా.. యాక్షన్ అంటూ తండేల్ షూటింగ్ మొదలుపెట్టేసింది చైతూ టీం. నాగచైతన్య, ఇతర నటీనటులపై వచ్చే సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. తండేల్‌లో లవ్‌స్టోరీ తర్వాత చైతూ, సాయిపల్లవి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీలో సాయిపల్లవి శ్రీకాకుళం అమ్మాయిగా కనిపించనుంది. ఇప్పటికే తెలంగాణ యాసలో వినోదాన్ని పంచిన సాయిపల్లవి.. ఈ సారి శ్రీకాకుళం యాసలో పక్కా విలేజ్ గాళ్‌గా ఎలా అలరిస్తుందనేది చూడాలి మరి. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా ఈ చిత్రం వస్తున్నట్టు సమాచారం. చైతూ కెరీర్‌లోనే అత్యధికంగా రూ.70 కోట్ల భారీ బడ్జెట్‌తో వస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. తండేల్‌కు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. టాప్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు.కార్తికేయ, సవ్యసాచి, కార్తికేయ 2, ప్రేమమ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న చందూమొండేటి నుంచి వస్తున్న సినిమా కావడం.. శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్ స్టోరీ అవడంతో సినిమాపై అంచనాలు పెరిగిపోతున్నాయి.

# క్లీంకారతో బిజీగా రామ్ చరణ్ , ఉపాసన కామినేని దంపతులు

హైదరాబాద్,డిసెంబర్26అక్షరం న్యూస్



రామ్ చరణ్ , ఉపాసన కామినేని దంపతులు ఇప్పుడు క్లీంకారతో బిజీగా ఉన్నారు. వీళ్ళిద్దరూ చాలామంది దంపతులకి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. అలాగే ఇద్దరూ తమ వ్యక్తిగత పనులతో ఎంతో బిజీగా ఉంటూ కూడా పాప క్లీంకార కోసం ఇద్దరూ తమ కాలాన్ని వెచ్చిస్తున్నారు. అలాగే పండగలు వచ్చినప్పుడు కుటుంబ సభ్యులతో కాలం గడుపుతున్నారు, అందుకే వీళ్ళిద్దరూ బెస్ట్ కపుల్ అనే కాకుండా, బెస్ట్ పేరెంట్స్ అని కూడా అందరూ అంటున్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా రామ్ చరణ్, ఉపాసన ఇద్దరూ తమ పాపతో ఈ పండగని ఆనందంగా జరుపుకున్నారు. ఉపాసన తన ఇన్‌స్టాగ్రామ్ లో కొన్ని ఫోటోస్ షేర్ చేశారు. అందులో రామ్ చరణ్, ఉపాసన పాపతో వున్న ఫోటోస్ కాకుండా, అల్లు అర్జున్, స్నేహ దంపతులతో వున్న ఫోటోస్ కూడా షేర్ చేశారు. అలాగే మెగా కుటుంబానికి సంబదించిన అందరితో క్రిస్మస్ పండగ ఎంత బాగా చేసుకున్నారు అన్న విషయం కూడా చెప్పడానికి అందరితో ఒక ఫోటో షేర్ చేశారు. స్నేహితురాలు అయిన నమ్రత శిరోద్కర్ తో కూడా వున్న ఫోటోని షేర్ చేశారు ఉపాసన. కుమార్తెతో వున్న ఫోటో ఇప్పుడు బాగా వైరల్ అవుతోంది అని అంటున్నారు.

# జిల్లాలో ప్రజాపాలన గ్రామ, వార్డు సభలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

- ప్రతి రోజు రెండు షిఫ్టులో ప్రజాపాలన గ్రామసభల నిర్వహణ
- కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలి
- అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి




**రాజన్న సిరిసిల్ల బ్యూరో/ డిసెంబర్ – 26(అక్షరం న్యూస్):** జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపల్ వార్డులో ప్రభుత్వ ఆదేశాల మేరకు కట్టుదిట్టంగా ప్రజాపాలన సభలు నిర్వహించి ప్రజల నుంచి మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులు పకడ్బందీగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అదనపు కలెక్టర్లు ఎన్ ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి లతో కలిసి ప్రజాపాలన గ్రామ,వార్డు సభల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి సన్నాహక ఏర్పాట్ల పై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తహశీల్దార్ లు, ఎంపిడివో లతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు.

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ప్రజలకు చేరువగా పాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని , డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో సభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ తెలిపారు.

ప్రతి మండలం పరిధిలో తహసిల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి బృందం రోజుకు రెండు గ్రామాల చొప్పున పర్యటించి, ప్రతిరోజు ప్రతి బృందం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు , మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు షెడ్యూల్లో గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. ప్రజాపాలన సభలలో పాల్గొనే సిబ్బంది సమయపాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి దరఖాస్తులు ఒకరోజు ముందుగానే వస్తాయని, గ్రామ ప్రజలకు ముందుగానే దరఖాస్తులు అందించాలని, దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలోని నిరక్షరాస్యులకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు దరఖాస్తు నింపడంలో సహకరించేలా చూడాలని అన్నారు.

గ్రామసభల నిర్వహణకు సంబంధించిన షెడ్యూలు అందించడం జరుగుతుందని, ప్రజాపాలన నిర్వహణపై మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించుకుని తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించుకోవాలని, ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపల్ వార్డులో ప్రజా పాలన సభ ఎప్పుడు నిర్వహిస్తున్నామనేది ప్రజలకు తెలియజేయాలని, మున్సిపాలిటీ లలో పారిశుద్ధ్య సిబ్బందిచే ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజాపాలన సభ నిర్వహణకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని త్రాగునీరు, టెంట్, కుర్చీలు, అవసరమైన బల్లలు ఏర్పాటు చేయాలని, ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. మహిళలు , పురుషులు, వయో వృద్ధులు, వికలాంగులకు వేరు వేరు గా కౌంటర్ లు ఏర్పాటు చేయాలన్నారు. సాధ్యమైనన్ని ఎక్కువ కౌంటర్ లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇతర అర్జీలకు జనరల్ కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు.ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు స్వీకరించాలని, ఆధార్, రేషన్ కార్డు జత చేసేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం నుంచి దరఖాస్తు ఫారంలు అందిన వెంటనే మండలాలకు పంపిణీ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు ప్రజాపాలన సభలలో తీసుకునే దరఖాస్తులను ఎప్పటికప్పుడు ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ప్రతి ఒక్క దరఖాస్తును స్వీకరించాలని చెప్పారు.దరఖాస్తుదారునికి రసీదు అందించాలని, ప్రజాపాలన సభ నిర్వహణకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, వారిని భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డులో ప్రజాపాలన సభల నిర్వహణకు ఇంచార్జి లను ఏర్పాటు చేయాలని, గ్రామ సభలలో ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేయాలి, కౌంటర్లలో ఎవరు విధులు నిర్వహించాలని మొదలు కొని ప్రతి అంశం ప్రణాళిక బద్ధంగా జరిగేలా చూడాలని, సంబంధిత సిబ్బందికి ముందస్తుగానే విధులు అప్పగిస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

గ్రామ సభలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ బాధ్యులుగా ఉన్న ఆర్డీఓ లు నియోజకవర్గ స్థాయిలో సంబంధిత అధికారులతో సమీక్షించి గ్రామసభ నిర్వహించే వేదికలలో సరిపడా మౌలిక సదుపాయాలు ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. ప్రతి వేదిక వద్ద ఆశా ను ఉంచి ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండేలా చూసుకోవాలన్నారు. గ్రామ సభల నిర్వహణ ఏర్పాట్లకు అవసరమైన నిధులను విడుదల చేస్తామని చెప్పారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడుతూ మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలని,దరఖాస్తుదారులు ముందస్తుగా దరఖాస్తు ఫారం నింపుకొని గ్రామ సభకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామసభ నిర్వహణపై డప్పు చాటింపు ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామసభలలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద క్యూలైన్ విధానం పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కరోనా తిరిగి వ్యాపిస్తున్న దృష్ట్యా అర్జీదారులు భౌతిక దూరం పాటించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని చెప్పారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ప్రజా పాలన సిఎం సందేశాన్ని ప్రజలకు చదివీ వినిపించాలన్నారు.గ్రామసభ నిర్వహించిన రోజు దరఖాస్తు దారుడు రాకున్నా జనవరి 6 వరకూ సంబంధిత గ్రామ పంచాయితీ సెక్రటరీ దరఖాస్తులు స్వీకరించాలన్నారు. జిల్లా పంచాయితీ అధికారి రవీందర్ మాట్లాడుతూ,లి క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి ప్రజాపాలన సభ నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ లు, తహశీల్దార్ లు, ఎంపిడివో లు గ్రామం, వార్డు వారిగా కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామాలలోని గ్రౌండ్ లు, రైతు వేదికలో ప్రజలకు అందుబాటులో ఉండేలా గ్రామ సభలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతిరోజు ఎన్ని గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేశారు, ఎన్ని దరఖాస్తులు వచ్చాయి అనే రిపోర్టును రోజువారీగా తమకు పంపాలన్నారు. ప్రజాపాలన గ్రామసభ నిర్వహించే ప్రదేశం, సమయం, వివరాలు ముందస్తుగా ప్రచారం చేయాలని, స్థానిక జడ్పిటిసి, ఎంపిటిసి సర్పంచ్, మొదలగు నాయకులకు తప్పనిసరిగా ఎంపీడీవో లేదా తహసిల్దార్ ఫోన్ ద్వారా సమాచారం అందజేయాలని అన్నారు. విడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు ఎస్పీ చంద్రయ్య ,రెవెన్యూ డివిజన్ అధికారులు, ఆనంద్ కుమార్, మధు సూదన్ రెడ్డి, జెడ్పీ సి.ఈ.ఓ. గౌతమ్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి కొండల్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం కోసం "ప్రజా పాలన"

- గ్రామ సభల్లో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 26 (అక్షరం న్యూస్):** ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రజా పాలన ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన అని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ అన్నారు. మంగళవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేపటి నుండి జనవరి 6 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారంటీలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా "ప్రజాపాలన" కార్యక్రమంతో శ్రీకారం చుట్టిందని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి అపోహలు వద్దని, ధ్రువీకరణ పత్రాలు లేకున్నా కేవలం ఆధార్ కార్డుతో కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గ్రామాల్లో ఏ విధమైన సమస్యలు ఉన్న గ్రామ సభల్లో ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ప్రజా రంజక పాలనే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ప్రజా పాలన కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు సైతం విస్తృత ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామోజు సమ్మయ్య, మాడుగుల గోపి, భీమదేవరపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి సదానందం, భీమదేవరపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతూరి జేమ్స్, యువజన కాంగ్రెస్ నాయకులు పోగుల శ్రీకాంత్, చిట్యాల అనిల్, మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ వలి మహమ్మద్, పెద్ది బిక్షపతి పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేయాలి

-బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ యెర్రా కామేష్...



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/డిసెంబెర్ 26/అక్షరం న్యూస్ :** నియోజకవర్గంలో ఆధార్ కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేయాలని బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డులో కొత్త కొత్త సమస్యలు వస్తున్నాయని వాటిని పరిష్కరించుకోవాలంటే ఆధార్ సెంటర్లు తక్కువగా ఉన్నాయని అన్నారు. ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ లింక్ చేయాలన్నా సరే ఆధార్ కార్డులో పుట్టిన తేదీ సంవత్సరం తదిత వివరాలు పొందుపరచాలన్న చాలా సమయం పడుతుందని మీ సేవ కేంద్రాలో రోజుకు నలభై మందికి, మిగత కేంద్రల్లో కేవలం ముపై మందికి మాత్రమే టోకెన్లు జారీ చేయడంతో జిల్లా కేంద్రంతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి ప్రజలు చలిలో వచ్చి ఆధార్ కేంద్రాల వద్ద అర్ధరాత్రి నుండే క్యూలైన్ లో పడిగాపులు పడాల్సి వస్తోందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కావడంతో చాలా సమస్యలపై ప్రజలు ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. ఆధార్ సంబంధిత సమస్యలపై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రామవరం,రుద్రంపూర్, సుజాతనగర్, చుంచుపల్లి, నవభారత్, పాల్వంచ, పెద్దమ్మతల్లి దేవాలయం తదితర ప్రాంతల్లో కొత్తగా ఆధార్ కేంద్రాలను మంజూరు చేయాలని, అదేవిధంగా ఉన్న ఆధార్ కేంద్రాల్లో కౌంటర్లు పెంచి ఎక్కువ మందికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆధార్ కార్డులో మార్పులు, చేర్పుల కొరకు ప్రజలు నానా ఇబ్బందులూ పడుతున్నా నియోజకవర్గంలో పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విమర్శించారు. ఈకార్యక్రమంలో జిల్లా సలహదారు గంధం మల్లికార్జున్ రావు, చేనిగారాపు నిరంజన్ కుమార్, నాగుల రవికుమార్, అల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు

## భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవం

- సిపిఐ నిరుపేదల పక్షపాతి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు.

**కరీంనగర్/సైదాపూర్, డిసెంబర్26(అక్షరం న్యూస్):**

మండల కేంద్రంలో సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు సిపిఐ జేండాను ఆవిష్కరించారు. అనంతరం బత్తుల బాబు మాట్లాడుతూ...సమసమాజ స్థాపన కోసం1925 డిసెంబర్ 26న తేదీన ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద సంవత్సరాల రాజకీయ పర్వాన్ని పూర్తి చేసేందుకు వడివడిగా అడుగులు వేస్తుందని, ఆనాటి బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా తొలి విప్లవ కెరటం సిపిఐ పార్టీ అని తెలిపారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు పెట్టుబడి దారి బూర్జువా వ్యవస్థలకు వ్యతిరేకంగా నినాదిస్తూ, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాల విధానాలను ఎండగడుతూ, కార్మిక, మహిళా, యువజన, విద్యార్థి, ఉద్యోగ, కళాకారులతో, పాటు బలహీన బడుగు వర్గాల హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వొజ్జ కొమురయ్య, శ్రీనివాస్ , నలువాల రవి, రజనీకాంత్, వొడ్నాల వేంకటేష్, రాజేషం, భీరన్న, లంకదాసరి కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్న కోలేటి.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 26/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్ మంగళవారం ఉదయం తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం చేసుకుని,టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకం గా కలిశారు.

## నాగేష్ కుటుంబానికి అండగా ఉంటాం... ఎస్.కె. సాబీర్ పాషా



**భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/ డిసెంబర్.26/ అక్షరం/ టౌన్ న్యూస్:** సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు బాబు క్యాంప్ శాఖ సెక్రెటరీ లక్క నాగేష్( నల్ల నాగేష్ ) అనారోగ్య కారణాలతో మంగళవారం ఉదయం మృతి చెందారు .నాగేష్ మరణవార్త తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. షాబీర్ పాషా మృతదేహానికి సందర్శించి పార్టీ జెండా దరింప చేశారు. గత 40 సంవత్సరాలుగా పార్టీ లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని కొనియాడారు. నాగేష్ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ దుర్గ రాసి వెంకన్న, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, ఏఐటీయూసీ నాయకులు దుర్గరాశి శ్రీనివాస్, సిపిఐ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ ప్రసాద్, ఏఐటియుసి జిల్లా నాయకులు నాగేష్, బాబు క్యాంప్ ఉపసర్పంచ్ పొలమూరి శ్రీనివాస్, ఏఐవైఎఫ్ నాయకులు అమ్ములు, కోటి, బాబ్జి , పృధ్వి, ఎం.డి. ఫరీద్ ,కిట్టు, మెకానిక్ గోపి ,జిశాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

**ఓదెల/పెద్దపల్లి డిసెంబర్ 26 (అక్షరం న్యూస్):** పోస్టల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వికాస్ భారత్



సంకల్పయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని భయమాపల్లి ఇందుర్తి బీమరపల్లి కొమిర గ్రామాలలో యాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ భారత దేశము ప్రభుత్వం డిజిటల్ ఇండియా లో భాగంగా డిజిటల్ సాధికారత దిశగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువకుడు మృతి

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 26 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన ముప్పిడి ప్రమోద్ (30) మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం..ప్రమోద్ ఉదయాన్నే మండల కేంద్రంలోని ఓ గుడికి వెళ్లి దర్శనం చేసుకొని ఇంటికి రాగానే చాతిలో నొప్పి అంటూ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. ప్రమోద్ మృతి తో కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## ఈనెల 28 నుండి ప్రజా పాలన.

- రామగుండం కార్పొరేషన్ లోని 50 డివిజన్లో ప్రజాపాలన.
- ఆర్ఎంసి కమిషనర్.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 26/అక్షరం న్యూస్:** మహా లక్ష్మీ పథకం,రైతు భరోసా పథకం,గృహ జ్యోతి పథకం,ఇందిరమ్మ ఇండ్ల పథకం,చేయూత పథకానికి ధరఖాస్తు చేసుకోవడానికై డిసెంబర్ 28 వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు అన్ని డివిజన్ లలో ప్రజా పాలన వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ తెలిపారు. ఉదయం 8.00 గంటల నుండి మద్యాహ్నం 12.00 గంటల వరకు నాలుగు డివిజన్ లలో,మద్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు మరో నాలుగు డివిజన్లలో ఈ దిగువ చూపబడిన విధంగా వార్డు సభలు నిర్వహించడం జరుగుతుంది.

డివిజన్ల వారిగా
28.12.2023: డివిజన్లు 1,2,3,36,
29.12. 2023 న డివిజన్లు 9, 10, 11. 1230.12.2023 న 17. 18. 19, 20
02.01.2024 న 25. 26. 27. 28.
03.01.2024:33,34,35,36
04.01.2024: 41, 42, 43, 44
05.01.2024: 49, 50, 4,2, 2.00 . 6.00 డివిజన్లు
5. 6, 7, 8,13,14,15,16,21, 22, 23,24,29,30,31, 32.
37, 38, 39, 40,45, 46, 47, 48

ఈ సభల్లో స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొంటారు.ధరఖాస్తు ఫారాలు వార్డు సభ కు ముందు గానే ఏరియా బిల్ కలెక్టర్,మహిళా సంఘం ఆర్ పి ల వద్ద ఉచితంగా లభిస్తాయి.ఇట్టి ధరఖాస్తు ఫారాలను పూరించి ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలను జత చేసి ప్రజా పాలన వార్డు సభలో అందజేయాలి.ధరఖాస్తులు పూరించడానికి అవసరమైన పక్షంలో అంగన్ వాడీ, ఆశా వర్కర్లు సహకరిస్తారు.కావున ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకొని సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందాలని కమిషనర్ కోరారు.

## 6 గ్యారెంటీలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ**




**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్ –26 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మహిళ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు కాముని వనిత స్వాగతం పలికారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎలక్షన్ లో ప్రతి ఒక్క మహిళ కార్యకర్త చురుకుగా పనిచేయాలని, గ్రామస్థాయి మండల స్థాయి బ్లాక్ జిల్లా నియోజకవర్గ మహిళ నాయకులు కష్టపడి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28 నుండి జనవరి 6 వరకు జరిపే ప్రజా పాలనలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చురుగ్గా పాల్గొని ప్రజలకు 6 గ్యారంటీలపై ఇతర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మడుపు శ్రీదేవి, టౌన్ అధ్యక్షురాలు వేల్మూల స్వరూప జిల్లా ప్రధాన కార్యదర్శి చందన, సామల పావని, అరుణ, రమాదేవి, సానియా, సోనీ, సంగీత, రోజా, వనిత కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## అల్మాస్‌పూర్‌లో ఘనంగా అయ్యప్ప మండల మహాపడిపూజ మహోత్సవం





**రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్/డిసెంబర్ 26 :** ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ గ్రామంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం అయ్యప్ప మండల మహాపడిపూజ మహోత్సవం ఘనంగా జరిగింది, అల్మాస్ పూర్ గ్రామానికి చెందిన పందిర్ల శ్రీనివాస్ గౌడ్ గురు స్వామి, ముస్తాబాద్ రాజు గురుస్వామి, ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమం దాత కత్తి స్వామి పోతుగంటి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో మండల మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సిరిసిల్ల కు చెందిన శ్రీ శ్రీ ఎరుకల ప్రకాష్ , ముస్తాబాద్ కు చెందిన శ్రీ శ్రీ రాజు , అల్మాస్ పూర్ కు చెందిన శ్రీ పందిళ్ళ శ్రీనివాస్ గురు స్వాములు , ఆలయ పూజారి మరిగంటి పురుషోత్తమ చారి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 7:30 గంటలకు స్వామివారిని పల్లకి సేవ ద్వారా గ్రామంలో పురవీధుల గుండా ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు , 10-00 గంటలకు స్వామివారికి అష్టాభిషేక కార్యక్రమాలు మహా హారతి నిచ్చారు , ఈ సందర్భంగా పాల్గొన్న భక్తకోటికి ఎల్లారెడ్డిపేట సత్సంగ సదనం అధ్యక్షులు శ్రీ బ్రహ్మచారి లక్ష్మారెడ్డి తీర్థ ప్రసాదం వితరణ చేశారు, అనంతరం భక్తకోటికి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు , స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆల్మాస్ పూర్ గ్రామం మారుమోగింది , ఆభరణాల ఊరేగింపు కన్నుల పండువగా నిర్వహించారు, ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట ఎంపీపీ పిల్లి రేణుక కిషన్, ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని స్వామివారి ని దర్శించుకున్నారు,

## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి





**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 26(అక్షరం న్యూస్):** ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కొత్తకొండలో చోటుచేసుకుంది. మృతుని కుమారుడు గడ్డం నవీన్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముస్తాఫాపూర్ గ్రామానికి చెందిన గడ్డం రాజిరెడ్డి (54) హుజురాబాద్ వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో కొత్తకొండ సబ్ స్టేషన్ వద్ద బైకు అదుపు తప్పి కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు తెలిపారు. మృతునికి భార్యతో పాటు ఒక కుమారుడు,ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. మృతుడు రాజిరెడ్డి కొత్తకొండ ముస్తాఫాపూర్ చంటయ్యపల్లి గ్రామంలో కరెంటు పని చేస్తూ జీవనం కొనసాగించేవారు. కరెంటు రాజిరెడ్డి మృతి చెందడంతో గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.



# ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలి





**ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 26 (అక్షరం న్యూస్):** వార్షిక తనిఖీలలో భాగంగా పొత్కపల్లి పోలీసు స్టేషన్ ను మంగళవారం పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. తొలుత పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈమేరకు పోలీస్ సిబ్బందికి పలు సలహాలు , సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో పలువురు పోలీసులు పాల్గొన్నారు.

# నేడు జరిగే సింగరేణి ఎన్నికల్లో టీబిజీకేఎస్ బాణం గుర్తుకు ఓటెయ్యండి

**- అధిక మెజార్టీతో టీబీజీకేఎస్ ను గెలిపించండి. గనులు డిపార్ట్మెంట్లలో ప్రచారం నిర్వహించిన జహీద్ పాషా టిబిజికేఎస్ శ్రేణులు.**

**- తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్న**

**- డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎండీ జాహిద్‌పాషా.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 26/అక్షరం న్యూస్:** నేడు సింగరేణి వ్యాప్తంగా జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)ను భారీ మెజార్టీతో గెలిపించి బాణం గుర్తుకు ఓటేయాలని కోరుతూ మంగళవారం రామగుండం రీజియన్ లోని అన్ని గనులు డిపార్ట్మెంట్ల లో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎండి జాహిద్ పాషా తనదైన శైలిలో యూనియన్ శ్రేణులతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ కార్మిక వర్గాన్ని కోరారు. గనులలో జరిగిన గేట్ మీటింగ్లలో జరిగిన సమావేశంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్

సెక్రటరీ ఎండీ జాహిద్‌పాషా మాట్లాడారు.కేసీఆర్ హయాంలోనే సింగరేణి సంస్థ ప్రయోజనాలు,కార్మిక సంక్షేమం భారీగా జరిగిందని జాహిద్ పాష చెప్పారు. సింగరేణి కార్మికులు ఈ ఎన్నికల్లో అత్మసాక్షిగా ఓటు వేసి టీబీజీకేఎస్‌ను గెలిపించాలని కోరారు.సింగరేణి సంస్థ ఎదుగుదలకు,సంస్థను లాభాల బాటా పట్టించేందుకు,కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఎనలేని కృషి చేసిందని జాహిద్ పాష గుర్తు చేశారు.కార్మికుల గొంతుకగా నిలిచిన టీబీజీకేఎస్‌ను గెలిపించాలన్నారు.బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్‌హయాంలో కారుణ్య నియామకాల పేర 16వేలమందికిడిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చి కోల్‌బెల్ట్ ప్రాంతంలో యువతకు ఉపాధి కల్పించామని వివరించారు.డిపెండెంట్ ఉద్యోగం వద్దనుకుంటే ఆ కుటుంబానికి రూ.25లక్షలు చెల్లించాలన్న ఉదారమైన నిర్ణయాన్ని కేసీఆర్ తీసుకున్నారని పేర్కొన్నారు.కోల్ ఇండియాలో లేని విధంగా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కూడా కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.గతంలో ఎన్నడూ లేని విధంగా సంస్థ నికర లాభాల్లో కార్మికులకు భారీ మొత్తంలో వాటాను పంచామని,తెలంగాణ ఏర్పడిన నాటికి లాభాల వాటా10శాతం ఉంటే దానిని 32 శాతానికి పెంచామన్నారు.కార్మికుల తల్లిదండ్రులకు

కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం, సొంత ఇల్లు నిర్మించుకునే వారికి రూ.10లక్షల వడ్డీ లేని రుణం, ఐఐటీ, ఐఐఎం వంటి సంస్థ చదువుకునే కార్మికుల పిల్లలకు ఫీజు రియాంబర్స్‌మెంట్ అమలు చేయడం లాంటి ఎన్నో విప్లవాత్మక కార్మిక సంక్షేమ నిర్ణయాలు కేసీఆర్ హయాంలోనే జరిగాయన్నారు. కార్మికులకు గతంలో ఎన్నడూ లేని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి సింగరేణిని కష్టాల నుంచి కాపాడిన బిఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్‌ను ఈ ఎన్నికల్లో గెలిపించాలని జాహిద్‌పాషా కోరారు. యూనియన్ లో ప్రముఖ నాయకులు వెళ్లినంత మాత్రాన టీబీజీకేఎస్ కు జరిగిన నష్టం ఏమీ లేదని గౌరవ అధ్యక్షురాలు కవిత మాజీ సీఎం కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సింగరేణి కార్మికుల న్యాయమైన సమస్యల డిమాండ్ పరిష్కారం కోసం ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పిస్తారని గత రెండు పర్యాయాలు అధికారంలో ఉండి ఎన్నో కార్మికుల సమస్యలను పరిష్కరించి సింగరేణి కార్మికులను కడుపులో పెట్టుకొని కెసిఆర్ కాపాడారని అలాంటి యూనియన్లు మరొకసారి ఆదరించి కార్మికులు గెలిపించాలని తనదైన శైలిలో ప్రచారం చేస్తూ జహీద్ పాషా కార్మిక వర్గాన్ని కోరారు.సంఘ నాయకత్వ బాధ్యతల్లో యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.గత పదేళ్ల కాలంలో ఒక్క సమ్మె కూడా చేయనవసరం లేకుండా అన్నీ పనులను,డిమాండ్లను టీబీజీకేఎస్ సాధించిందని జాహిద్‌పాషా గుర్తుచేశారు.ఈ గేట్ మీటింగ్ సమావేశంలో యూనియన్ ఆర్‌జీ-1 ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్‌రావు,నాయకులు వడ్డేపల్లి శంకర్, లావుడ్య వెంకటేష్ చెల్పూరి సతీష్ శేషగిరి,పొలాడి శ్రీనివాసరావు, మల్లయ్య చెలుకలపెల్లి శ్రీనివాస్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

# పొగమంచు వాతావరణంలో ప్రయాణాలు చేసేటప్పుడు వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

**-ఎస్పి వినీత్ .జి**



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/డిసెంబర్ 26/అక్షరం న్యూస్ :** పొగమంచు కారణంగా రోడ్లు కనిపించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా పెరుగుతున్నాయని, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎస్పి వినీత్ జి ఒక ప్రకటనలో తెలిపారు. హెడ్‌లైట్‌లను తక్కువ బీం పై సెట్ చేయాలని, దృశ్యమానత చాలా తక్కువగా ఉన్నప్పుడు పొగమంచులో డ్రైవింగ్ చేయడం చాలా కష్టంగా ఉంటుందని, తక్కువ బీమ్‌లో హెడ్‌లైట్‌లను అమర్చడం దీనికి సహాయపడుతుందన్నారు. హై-బీమ్‌పై హెడ్‌లైట్‌లను ఉపయోగించడం మంచిది కాదని, పొగమంచు వాస్తవానికి ఈ కాంతిని తిరిగి ప్రతిబింబిస్తుందని, డ్రైవర్ దృష్టికి ఆటంకంకాలిగిస్తుందని, 100 మీటర్ల కంటే తక్కువగా ఉంటే, కారు ఫాగ్ ల్యాంప్‌లను ఆన్ చేయడం మంచిదన్నారు. విజిబిలిటీ చాలా తక్కువగా ఉన్నప్పుడు పరిసరాలను అంచనా వేయడం కష్టంగా ఉంటుందని, వేగంగా ప్రయాణిస్తున్నట్లయితే రహదారి పరిస్థితులు వెంటనే అర్థం కాకపోవచ్చన్నారు. సహేతుకమైన వేగంతో డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు, ట్రాఫిక్ నకు ప్రతిస్పందించడానికి,అవసరమైతే సమయానికి వాహనాన్ని ఆపివేయడానికి మిమ్మల్ని మెరుగ్గా సన్నద్ధం చేస్తుంది. ఏది ఏమైనప్పటికీ, దృశ్యమానత పరిమితిని మించి నడిపితే ఎదురుగా ఎవరైనా ఉన్నారో లేదో నిర్ధారించడం అసాధ్యం, దీనిని పరిగణించకపోవడం ఘర్షణలకు దారితీయవచ్చన్నారు.

కనిపించని ట్రాఫిక్‌ని వినికిడి ద్వారా గ్రహించే ప్రయత్నం చేయలన్నారు. పొగమంచు వాతావరణంలో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు చెవులు గొప్ప ఆస్తిగా ఉంటాయి. దట్టమైన పొగమంచు సమయంలో మీ దృశ్యమానత దెబ్బతినవచ్చన్నారు. టైర్లు, హారన్ల శబ్దాలు కనిపించని వాహనాల నుండి దూరాన్ని అంచనా వేయడంలో మీకు సహాయపడతాయన్నారు. కాబట్టి పొగమంచులో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మీ వాహనంలో సంగీతాన్ని నిలిపివేయాలని, రహదారి శబ్దాలను వినలన్నారు.

మీ లేన్ లోనే డ్రైవింగ్ చేయాలనీ, పొగమంచు ద్వారా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు తక్కువ దృశ్యమానతతో, ఎవరైనా లేన్‌లను ఎప్పుడు మారుస్తున్నారో గుర్తించడం చాలా కష్టం అన్నారు. రహదారి యొక్క ఒక భాగంపై దృష్టి కేంద్రీకరించడం నిర్దిష్ట లేన్‌కు కట్టుబడి ఉండటం మంచిదన్నారు. మీ సిగ్నల్స్ ను తప్పకుండ వుపయోగించాలన్నారు. పొగమంచుతో కూడిన రహదారిపై ఇతర డ్రైవర్లకు మీ ఉద్దేశ్యాలను సిగ్నల్స్ ద్వారా సూచించడం చాలా ముఖ్యమని, మలుపు తిరిగేటప్పుడు,కొంత సమయం వెనుక వాహనాలు నెమ్మదిగా వెళ్లేలా కనీసం పది సెకన్ల పాటు సిగ్నల్స్ ఉపయోగించి సూచన ఇవ్వడం మంచిదన్నారు. మీ దృష్టిని వీలైనంత స్పష్టంగా ఉంచడానికి ప్రయత్నించండి. మీ దృష్టికి ఎలాంటి అడ్డంకులు లేవని నిర్ధారించుకోవడానికి మీ విండ్‌స్క్రీన్‌ను లోపల, వెలుపల శుభ్రం చేయలన్నారు. మీ వాహనంలో హీటర్ ఆన్ చేయండి. బయట పొగమంచు తరచుగా వాహనం లోపలి భాగంలో ఘనీభవనానికి కారణమవుతుందన్నారు. మన దృష్టికి మరింత ఆటంకం కలిగిస్తుందన్నారు. హీటర్‌ను ఆన్ చేయడం ద్వారా దీన్ని సులభంగా క్లియర్ చేయవచ్చు. ఓవర్ టేక్ చేయవద్దనని, పొగమంచు ఉన్న సమయంలో డ్రైవింగ్‌లో సహనం చాలా కీలకం అన్నారు. ఓవర్‌టేక్ చేయడానికి చేసే ప్రయత్నాలు ముందు ఉన్న డ్రైవర్ దృష్టిని మరల్చవచ్చన్నారు. ఆకాస్మాత్తుగా వారి వేగాన్ని తగ్గించుకోవడానికి వీలు కాకపోవచ్చన్నారు. ప్రమాదం జరగడానికి దారి తీయొచ్చన్నారు. వాహనాల మధ్య కనీస దూరం పాటించాలన్నారు. ముందున్న వాహనానికి మధ్య సరైన స్థలాన్ని ఉంచడం చాలా మంచి ఆలోచన అన్నారు. వాహనాలు ఒకదానికొకటి చాలా దగ్గరగా అనుసరిస్తున్నప్పుడు మరియు విషయాలు తప్పుగా ప్రారంభమైనప్పుడు ప్రతిస్పందించలేనప్పుడు పైల్-అప్‌లు తరచుగా సంభవిస్తాయి. రహదారిపై మీ దృష్టిని కేంద్రీకరించండి. పొగమంచులో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే అప్రమత్తంగా ఉండటం మీ కళ్ళను రహదారిపై ఉంచడం, ఏదైనా తప్పు జరగడానికి ఒక స్ప్లిట్ సెకను పడుతుందన్నారు. ట్రాఫిక్, వాతావరణ పరిస్థితులపై దృష్టి పెట్టడం ప్రతి ఒక్క డ్రైవర్ బాధ్యత అని తెలిపారు.

## "విచ్చలవిడిగా నిషేధిత చైనీస్ మాంజా అమ్మకాలు"

- పర్యావరణానికి హానికరంగా చైనీస్ మాంజా, ప్లాస్టిక్ పతంగులు అన్ని తెలిసి దొంగచాటు అమ్మకాలు
- నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్.జి.టి) 2016 ప్రకారం చైనీస్ మాంజా ఉత్పత్తి, నిల్వ, అమ్మకం నిషేధం
- చూసి చూడనట్లు వదిలేస్తున్న సంబంధిత శాఖ అధికారులు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/డిసెంబర్.26/ అక్షరం టౌన్ న్యూస్ :** సంక్రాంతి వస్తుందంటే చాలు 15 రోజుల ముందు నుంచే సందడి రంగు రంగుల పతంగులతో ఆకాశం ఇంద్రధనుస్సును తలపిస్తుంది . గాలిపటాల ఎగురవేతలో పోటీ పిల్లలను కేరింత కొట్టిస్తోంది. సంక్రాంతి పండుగను పిల్లలు పతంగుల పండుగ అని కూడా పిలుస్తారు. ఒకప్పుడు సక్రాంతి కి 15 రోజుల ముందు నుంచే రకరకాల రంగుల మాంజా లను పత్తి తో చేసిన సులభంగా తెగిపోయే ధారాలతో మాంజా ను తయారు చేసుకునే వారు. కానీ మన పతంగుల పండుగను క్యాష్ చేసుకోని పబ్బం గడిపేందుకు కొంత మంది దుకాణ దారులు చైనా మంజా ను పిల్లలకు అలవాటు చేసి ఇటు పక్షుల ప్రాణాలు అటు ద్విచక్ర వాహనంపై వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు గురిచేస్తు పర్యావరణానికి హాని కలిగిస్తున్నారు.

**ప్లాస్టిక్ తో తయారు చేసే పతంగులు, మంజా పర్యావరణానికి ఎంతో హానికరం..**

ముఖ్యంగా చైనీస్ నైలాన్ లేదా ప్లాస్టిక్ మిశ్రమంతో తయారు చేసిన తాంగుస్ తో తయారు చేయబడిన చైనీస్ మాంజాను పదునుగా చేయడానికి గాజును పౌడర్ గా చేసి పూత పూస్తారు. పత్తి దారం వలే కాకుండా, తాంగుస్ ఇది సులభంగా తెగిపోదు,కానీ దీని లో చిక్కుకున్న పక్షులు, ద్విచక్ర వాహనాల పై వెళ్లే వారి మెడలు కోసేయగల శక్తి దీనిలో ఉంటుంది. ముఖ్యంగా పక్షులు, ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు మెడకు దారం తగిలి చాలా మంది మెడలు తెగి తీవ్రంగా గాయపడిన సందర్భాలు అనేకం. ముఖ్యంగా చైనీస్ మంజా,పతంగులు ప్లాస్టిక్ తో తయారు చేయడం వల్ల ఇవి పర్యావరణం కలుషితం చేస్తున్నాయి.

**చైనీస్ మాంజా అమ్మకాలకు కేంద్రంగా కొత్తగూడెం...**

చైనీస్ మాంజా అమ్మకాలకు కేంద్రంగా కొత్తగూడెం పేరు మారు మోగిపోతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎటు చూసినా చైనీస్ మంజా ,ప్లాస్టిక్ పతంగులు దర్శనమిస్తున్నాయి. వీటి వల్ల పర్యావరణానికి హాని అని తెలిసినా అటు తల్లిదండ్రులు ఇటు అధికారులు పిల్లలకు అవగాహన కల్పించడంలో విఫలం అవుతున్నారు. కొత్తగూడెం పట్టణంలో పతంగులు ,మంజా ను అమ్మే దుకాణాలు ఇమధ్య కోకొల్లలుగా వెలిశాయి. కానీ వారు నిషేధిత చైనీస్ మంజా ను, ప్లాస్టిక్ పతంగులను అమ్ముతుంటే మున్సిపల్ శాఖ ,సంబంధిత శాఖలు చూసి చూడనట్లు వదిలేయడం కొంత మంది దుకాణ దారులకు కలిసివచ్చే అవకాశం ఏర్పడడంతో విచ్చల విడిగా నిషేధిత చైనీస్ మంజా ను అమ్మేసి జేబులు నింపుకుంటున్నారు. ఇటువంటి చైనీస్ మంజా ను హైదరాబాద్ ,గుజరాత్, పంజాబ్ తదితర పట్టణాల్లో అమ్మే దుకాణ దారులను వెతికి మరి పట్టుకుని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్.జి.టి) 2016 ప్రకారం చైనీస్ మాంజా ఉత్పత్తి, నిల్వ, అమ్మకం ను నిషేధిస్తూ,అమ్మకం దారులపై, ఉత్పత్తి చేసే వారి పై, వాడే వారిపై భారీ జరిమాన,జైలు విధించి చైనీస్ మంజా ను నిషేధించి చట్టం చేసింది. ఇక నైనా సంబంధిత అధికారులు కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో నిషేధిత చైనీస్ మంజా ను అమ్మే వారి పై చర్యలు తీసుకోవాలని పక్షి ప్రేమికులు కోరుతున్నారు.

## చలి దుప్పట్లు- బ్యాగులు పంపిణీ సీతక్క తనయుడు

- మంత్రి సీతక్క కుమారుడు సూర్య




**మహబూబాబాద్ /కొత్తగూడ /డిసెంబర్ 26/అక్షరం న్యూస్:** పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు బ్యాగులు,వృద్ధులకు చలికి తట్టుకునే దుప్పట్లు పంపిణీ చేసిన పంచాయతీరాజ్,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తనయుడు సూర్య మహబూ బాద్ జిల్లా కొత్తగూడ మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమం లో పాల్గొన్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తో పాటు తన తనయుడు సూర్య కూడా తల్లితో పర్యటించాడు,ఈ సం దర్భంగా వేయి మంది పాఠశా ల విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు,మోకాలపల్లి, గాంధీనగర్,కొత్తగూడ, మైలా రం,కిష్టాపురం గ్రామాల్లో పర్య టించి విద్యార్థులతో పాటు చలి తీవ్రత దృష్టిలో పెట్టుకొని వృద్ధులకు చలిని తట్టుకునే దుప్పట్లు పంపిణీ చేసిన సీత క్క తనయుడు సూర్య,ఈ కార్యక్రమంలో సూర్యతో పాటు పలువురు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

**28నుంచి గ్రామసభలు...**

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 26(అక్షరం న్యూస్) ఈనెల28నుంచిజనవరి6వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్య క్రమాన్ని గంగారం మండలం లో పగడ్బందీగా నిర్వహించి ప్రజలు లబ్దిదారులు ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోని విజయవంతం చేయాలని ఎంపీడీవో అపర్ణ అధికారులను కోరారు మండలం లోని అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా అపర్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన 6గ్యారంటీలలోభాగంగామిగిలిన ఐదు గ్యారంటీల కోసం ఈనెల 28నుంచిజనవరి6 వరకు గ్రామసభలు నిర్వహిస్తూన్నామని తెలిపారు రేషన్ కార్డు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

# ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామ, వార్డు సభలను కట్టుదిట్టంగా నిర్వహించుటకు షెడ్యూల్ తయారు చేయండి...




-ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలి...
-27వ తేదీ వరకు అన్ని గృహాలకు ప్రజాపాలన దరఖాస్తులు అందచేయాలి..
-కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల....

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/డిసెంబర్ 26/అక్షరం న్యూస్ :** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను కట్టుదిట్టంగా నిర్వహించుటకు షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం ఖమ్మం ఐడిఓసి కార్యాలయంలో డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామ, వార్డు సభల నిర్వహణపై పంచాయతీ రాజ్, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపిడివోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలని చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాల్టీలలో టీములు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. 27వ తేదీ వరకు అన్ని గృహాలకు ప్రజాపాలన దరఖాస్తులు అందచేయాలని చెప్పారు. లబ్ధిదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తు నింపుటకు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని చెప్పారు. కౌంటర్లులో మహిళలకు, వయోవృద్ధులకు, దివ్యాన్గులకు ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రజలకు పరిపాలన చేరువ చేయడానికి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా నిర్వహించాలని చెప్పారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు31, జనవరి 1 ప్రభుత్వ సెలవులు మినహాయించి అన్ని కార్యాలయ పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో సభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం పరిధిలో తహసిల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి బృందం రోజుకు రెండు గ్రామాల చొప్పున ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి, సాయంత్రం 6 గంటల వరకు రెండు షిఫ్ట లల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. ప్రజాపాలన సభలలో పాల్గొనే సిబ్బంది సమయపాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి దరఖాస్తులు ఒకరోజు ముందుగానే అందచేయాలని, గ్రామ ప్రజలకు ముందుగానే దరఖాస్తులు అందించాలని, దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలోని నిరక్షరాస్యులకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, స్వయం సహాయక, మెప్మా సంఘాల సహకారాన్ని తీసుకోవాలని చెప్పారు. గ్రామసభల నిర్వహణకు సంబంధించి ముందస్తు తయారు చేసిన షెడ్యూలు ప్రకారం సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని చెప్పారు. ప్రజాపాలన నిర్వహణపై మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించుకుని తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపల్ వార్డులో ప్రజా పాలన సభ ఎప్పుడు నిర్వహిస్తున్నామనేది ప్రజలకు ముందస్తుగా తెలియజేసేందుకు టామ్ టామ్ లు వేయించాలని చెప్పారు. ప్రజాపాలన సభ నిర్వహణకు అవసరమైన మౌళిక సదుపాయాలు త్రాగునీరు, కుర్చీలు, అవసరమైన బల్లలు, షామియానాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని చెప్పారు. దరఖాస్తుతో పాటు ఆధార్, రేషన్ కార్డు జత చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం 27వ తేదీన ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు విడుదల చేస్తుందని వెంటనే మండలాలకు పంపిణీ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జెడ్పీ సీఈఓ ను ఆదేశించారు. ప్రతిరోజు ప్రజాపాలన సభలలో తీసుకునే దరఖాస్తులను ఎప్పటికప్పుడు కంప్యూటర్లో నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి రసీదు అందించాలని, ప్రజాపాలన సభ నిర్వహణకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని వారిని భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డులో ప్రజాపాలన సభల నిర్వహణకు ఇంచార్జి లను ఏర్పాటు చేయాలని, గ్రామ సభలలో ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేయాలి, కౌంటర్లలో ఎవరు విధులు నిర్వహించాలని మొదలు కొని ప్రతి అంశం ప్రణాళిక బద్ధంగా జరిగేలా చూడాలని చెప్పారు. సిబ్బందికి ముందస్తుగానే విధులు అప్పగిస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్పి డాక్టర్ వినీత్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో డిఎస్పి, మున్సిపల్ స్థాయిలో సీఐ, గ్రామస్థాయిలో ఎస్ ఐ బందోబస్తు విధులను పర్యవేక్షణ చేస్తారని చెప్పారు. దరఖాస్తులు ఇచ్చుటలో కౌంటర్లు వద్ద రద్దీ నియంత్రణ చర్యలు చేపట్టాలని చెప్పారు. రద్దీ ఉంటే ముందస్తుగా టోకెన్లు జారీ చేయాలని చెప్పారు. ప్రజాపాలన గ్రామసభ నిర్వహించే ప్రదేశం, సమయం, వివరాలు ముందస్తుగా ప్రచారం చేయాలని చెప్పారు. గ్రామసభ నిర్వహణ సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్, ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్లు డాక్టర్ రాంబాబు, మధుసూదన్ రాజు, జడ్పి సీఈవో విద్యాలత,డిపిఓ రమాకాంత్, అన్ని శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# "త్యాగాలతో పునీతమైన చరిత్ర సిపిఐ ది"

- ప్రజా ఉద్యమాలే సీపీఐ ఆయుధం....
- ప్రజాఉద్యమాలకు పార్టీ శ్రేణులు అనునిత్యం పునరంకితం కావాలి....
- అమరుల త్యాగాలు వృదాకానివ్వం సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు : ముత్యాల విశ్వనాథం....
- పాల్వంచలో లో ఘనంగా సీపిఐ 99వ వార్షికోత్సవ వేడుకలు....



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ డిసెంబర్.26/ అక్షరం /న్యూస్:** ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పునరుద్ఘాటించారు. సిపిఐ 99వ ఆవిర్భావ వార్షికోత్సవాలను పాల్వంచలోనీ చంద్ర రాజేశ్వరరావు భవన్ (సీపీఐ కార్యాలయం వద్ద) ఘనంగా నిర్వహించారు. కార్యలయం ఎదుట అరుణపతాకాన్ని ఆవిష్కరించి, 99వసంతాల ప్రత్యేక కేకే ను కట్ చేశారు. అనంతరం వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన అరుణ పతకాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో అయన మాట్లడుతూ కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిష్టులకే ఉంది అన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ,ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అప్పటి రజాకార్ల, భూస్వాముల, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని పంచి బాంచన్ దొర నీకాల్మొక్కుతా అని బతికే బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐ దన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అని అన్నారు. 99ఏండ్ల సుదీర్ఘ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మిక వర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని పిలుపునిచ్చారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమలీ సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, గుండాల నాగరాజు, సుధాకర్, సీపీఐ, ప్రజాసంఘాలు నాయకులు వేముల కొండలరావు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శీను, నరహరి నాగేశ్వరరావు, ఉపేంద్ర చారి, రాకేష్, వైఎస్ గిరి, జ్యోతుల రమేష్, కోరే కృష్ణ, చేరాలు, బిక్కులాల్, సంఘమిత్ర, మన్నెం వెంకన్న, పున్నరావు, అశోక్, ఇట్టి వెంకట్రావు, జకరయ్య, వర్క అజిత్, రాజు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, వెంకన్న, సాయి, రవి, కిరణ్, సూరజ్, కొత్త సురేష్, నల్లురి సురేష్, వీసం రవి తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంపై అపోహాలు వీడండి..!

-సానా రామకృష్ణ రెడ్డి.
-నేత్రదాత రాజమ్మకు సంస్మరణ సభ.




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 26/అక్షరం న్యూస్:** నేత్రదానంపై అపోహాలు వీడి,మరణానంతరం అందరూ నేత్రాదానం చేయడానికి ముందుకు రావాలని కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణ రెడ్డి పిలుపునిచ్చారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన కుందారపు రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, మంగళవారం ఆమె సంస్మరణ సభను లయన్స్ క్లబ్, సదాశయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నేత్రదాత రాజమ్మ సంస్మరణ సభను నిర్వహించారు. ముందుగా నేత్రదాతకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నేత్రాదాత కుటుంబ సభ్యులకు ముఖ్య అతిథిగా హాజరైన సానా రామకృష్ణ రెడ్డి చేతుల మీదుగా సదాశయ అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సానా రామకృష్ణ రెడ్డి మాట్లాడారు. నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుందారపు రాజమ్మ, ఆమె కుటుంబ సభ్యులు గ్రామానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ద్వారా చేస్తున్న సామాజిక చైతన్య కార్యక్రమాలతో నేత్రదానంపై ప్రజల్లో అవగాహన పెరుగుతోందన్నారు. మరణానంతరం మట్టిలో, నిప్పులో నేత్రాలు కాలి బూడిద కాకుండా మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి అందరూ ముందుకు రావాలని కోరారు. కాగా, సంస్మరణ సభ అవగాహనతో స్పందించిన మాజీ సర్పంచ్ కుందారపు బాపుతోపాటు నేత్రదాత బంధులు చంద్రమ్మ, రమేష్ తమ మరణానంతరం నేత్రదానం చేస్తామని అంగీకారం తెలుపుతూ ముందుకు వచ్చారు. వీరిని అభినందిస్తూ సదాశయ ఫౌండేషన్ ఐడీ కార్డులను సానా రామకృష్ణ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుందారపు బాపు, లయన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, గ్రామ వార్డ్ మెంబెర్ పులిపాక బానేశ్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి కే.ఎస్.వాసు, జర్నలిస్ట్ మాటేటి శ్రీనివాస్ తోపాటు బత్తుల సమ్మయ్య, వి.రవి వర్మ, జర్నలిస్ట్ దప్పు శంకర్, నేత్రదాత కుటుంబ సభ్యులు కుందారపు లక్ష్మయ్య, కుందారపు సమ్మయ్య- పుష్ప, కుందారపు శ్రీనివాస్, మాటేటి ప్రసాద్ - శైలజ, కుందారపు రాజీరమ్మ, కుందారపు చంద్రమ్మ, శంకరమ్మ కుందారపు మల్లయ్య - లక్ష్మి, కనుకయ్య- యశోద, సంపత్ - శ్యామల, రాజేందర్ - లావణ్య,శేఖర్ -ప్రవల్లిక,బరిబద్దల రమేష్, స్వదేశ్ పాల్గొన్నారు.

